


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 27 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 6 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మౌలిక వసతులతోనే సత్వర న్యాయం

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్య



• 2లో

# ఉప్పల్‌లో రన్ తుఫాన్

**సన్‌రైజర్స్ 277/3 ఐపీఎల్‌లో అత్యధిక స్కోరుతో రికార్డు**
**క్లాసెన్, అభిషేక్, హెడ్ సంచలన ఇన్నింగ్స్**
**తిలక్, డేవిడ్ శ్రమ వృథా జూ ఛేదనలో ముంబై 246/5**
**31 పరుగులతో హార్దిక్ సేన ఓటమి**

హైదరాబాద్, మార్చి 27 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ ఆతిథ్య మిచ్చిన ఈ సీజన్ ఐపీఎల్ తొలి మ్యాచ్ ఫ్యాన్స్‌కు మస్తు కిక్కిచ్చింది..సొంత గ్రౌండ్‌లో రైజర్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు..ముంబై బౌలర్లకు చుక్కలు చూపారు..మరోవైపు ముంబై బ్యాటర్లు కూడా అయితే సిక్సర్ లేదంటే ఫోర్ అనేలా బంతిని బాదడంతో పరుగుల వరద పారింది..దాంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా హైదరాబాద్ కొత్త చరిత్ర లిఖించింది.. ఛేదనలో ముంబై 'భారీ'గానే మొదలుపెట్టినా కీలక తరుణాల్లో వికెట్లు తీసిన హైదరాబాద్ గెలుపు బోణీ కొట్టింది.. చల్లని సాయంత్రం..ఆహ్లాదకర వాతావరణం..వేలాదిమంది అభిమానులతో కిక్కిరిసిన ఉప్పల్ స్టేడియం..దాంతో హైదరాబాద్ బ్యాటర్లలో ఉత్సాహం నిండింది. పైగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తమ మొదటి మ్యాచ్‌లో గెలుపు వాకిట బోల్తా పడడం వారిలో కసి పెంచింది. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్టు ముంబై బౌలర్లను ఊచకోత కోశారు. దాంతో బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రైజర్స్ 31 పరుగులతో విజయం అందుకుంది. తొలుత హైదరాబాద్ 20 ఓవర్లలో 277/3 స్కోరు చేసింది. క్లాసెన్ (34 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సలతో 80 నాటౌట్), అభిషేక్ శర్మ (23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సలతో 63), ట్రావిస్ హెడ్ (24 బంతుల్లో

మిగతా 2లో..





## కాంగ్రెస్ పార్టీ 8వ జాబితా విడుదల

### తెలంగాణ నుంచి అభ్యర్థులు వీరే





న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ 14 మందితో అభ్యర్థులతో కూడిన 8వ జాబితాను బుధవారం రాత్రి విడుదల చేసింది. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తెలంగాణతోపాటు ఉత్తరప్రదేశ్‌లో నాలుగు స్థానాలు, జార?ండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో చెరో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

తెలంగాణ నుంచి పార్లమెంట్ అభ్యర్థులు వీరే

నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్ రెడ్డిఆదిలాబాద్(ఎస్సీ) నుంచి డా. సుగుణ కుమారి చెలిమల

మెదక్ నుంచి నీలం మధుభువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి.

కాగా, ఇంకా నాలుగు స్థానాలైన వరంగల్, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్‌కు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

మిగతా 2లో..

## పెళ్లింట విషాదం

**గాయపడిన మహిళను అంబులెన్స్‌లోకి తరలిస్తున్న స్థానికులు**
**జోగిపేట వద్ద బోల్తా పడ్డ ట్రాక్టర్**
**వరుడి తరపున బంధువులు ముగ్గురు దుర్మరణం**
**బోసిబోయిన బాచారం**

పాపన్నపేట/జోగిపేట, మార్చి 27: పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో శ్మశాన నిశబ్ధం అలుముకుంది. అప్పటి వరకు ఉత్సాహంగా.. సంతోషంగా బంధువులతో సందడిగా ఉన్న ఆ ఇల్లు ఏడుపులు.. పెడబొబ్బలతో మారుమోగిపోయింది.



### ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు

## నక్సల్స్ మృతి

దద్దరిల్లిన దండకారణ్యం

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్-సుక్మాజిల్లాల సరిహద్దుల్లో గాలింపు



కొత్తగూడెం క్రైం, మార్చి 27: తుపాకుల మోతతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం దద్దరిల్లింది. బుధవారం భద్రతా దళాల ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా బాసగూడ నదీ ప్రాంతంలో రెండు రోజుల క్రితం ఇన్‌ఫార్మర్ల నెపంతో ముగ్గురు గ్రామస్తులను మావోయిస్టులు హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఆ ప్రాంతంలోనే తలదాచుకున్నారన్న సమాచారంతో చీపురుభట్టి అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. పుట్కేల్-త్రిపురపట్టి ప్రాంతంలో తారసపడిన మావోయిస్టులు భద్రతా దళాలపైకి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. మావోయిస్టులు తప్పించుకున్న అనంతరం ఘటనా స్థలం లో ఆరుగురి మృతదేహాలతోపాటు ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఓ అనుమానితుడిని సైతం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. మృతిచెందిన మావోయిస్టులను నగేశ్, అతడి భార్య సోని, వికాస్, సుక్కా, ముక్కా, గంగిగా పోలీసులు గుర్తించారు.

## 79 శాతం మద్దతు ఎన్డీయేకే..

### 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే వెల్లడి

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి కంటే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వైపు 79 శాతం మంది భారతీయులు మొగ్గుచూపుతున్నారు. ప్రధాన మంత్రి పదవికి 'టాప్ ఛాయెస్'గా నరేంద్ర మోదీ నిలుస్తున్నారు. ఆసియానెట్ న్యూస్ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే ఈ సంచలన విషయాలు వెల్లడించింది. తమ సర్వే వివరాలను బుధవారంనాడు విడుదల చేసింది. ఆ ఆసక్తికర విషయాల వివరాల్లోకి వెళితే..

సీఏఏ ప్రభావం..

పౌరసత్వ సవరణ చట్టం నిబంధలను నోటిఫై చేస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయావకాశాలపై సానుకూల ప్రభావం చూపుతుందని సర్వేలో పాల్గొన్న 51.1 శాతం మంది అభిప్రాయపడ్డారు. 26.85 శాతం మంది ప్రతికూల ప్రభావం చూపవచ్చని అభిప్రాయపడ్డారు. బీజేపీ ఎన్నికలపై సీఏఏ నిబంధనల నోటిఫై ప్రభావం ఏమాత్రం

మిగతా 2లో..



## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### అరెస్టుపై జోక్యం చేసుకునేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరణ

### ఏప్రిల్ 2లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ఆదేశం



న్యూఢిల్లీ, మార్చి 27: మద్యం పాలసీ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్కలేదు. ఆయన అరెస్టు వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను బుధవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వరణకాంత శర్మ విచారించారు. తన అరెస్టు అక్రమమని,

మిగతా 2లో..

### రైల్వే ట్రాక్ పై ప్రేమ జంట

## ఆత్మహత్య



• 2లో

# ఉప్పల్‌లో రన్ తుఫాన్

9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 62) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడారు. ఛేదనలో 20 ఓవర్లలో 246/5కే పరిమితమైన ముంబై ఓడింది. తిలక్ వర్మ (34 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 64), టిమ్ డేవిడ్ (22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42 నాటౌట్)రాణించారు. అభిషేక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

తలో చేయి వేసినా..: రికార్డు ఛేదనను ముంబై ధాటిగానే షురూ చేసింది. ఉనాద్కట్ వేసిన రెండో ఓవర్లో కిషన్ 4, రోహిత్ 6,6 కొట్టగా, భువనేశ్వర్ బౌలింగ్‌లో ఇషాన్ 4,6,6,6తో కదం తొక్కాడు. కానీ నాలుగో ఓవర్లో ఇషాన్ (34)ను షాబాజ్ అవుట్ చేయగా. కొద్దిసేపటికే రోహిత్ (26)ను కమిన్స్ పెవిలియన్ దారిపట్టించాడు. పవర్ ప్లేలో 66/2తో ముంబై రేసులోనే నిలిచింది. యువ ఆటగాళ్లు నమన్ ?ధిర్, తిలక్ భారీ షాట్లతో ఎదురు దాడికి దిగి హైదరాబాద్‌కు వణుకు పుట్టించారు. షాబాజ్ బౌలింగ్‌లో తిలక్ మూడు సిక్సర్లతో విజృంభించాడు. ఆపై అతడు హాఫ్ సెంచరీకి కూడా చేరాడు. ఓవర్‌కు 14 రన్‌రేట్‌తో దూకుడు మీదున్న ఈ జోడీలో..నమన్ (30)ను క్యాచవుట్ చేసిన ఉనాద్కట్ రైజర్స్‌కు కీలక బ్రేక్ ఇచ్చాడు. 15వ ఓవర్లో తిలక్ ఇన్నింగ్స్‌కు తెరదించి ముంబై జోరుకు కెప్టెన్ కమిన్స్ కళ్లెం వేశాడు. ఆపై ఉనాద్కట్, కమిన్స్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ముంబైకి ఓటమి తప్పలేదు.

హైదరాబాద్ బ్యాటర్ల చెడుగుడు: నువ్వు ఫోర్ కొడితే..నేను సిక్సర్ దంచుతా..అనేలా సాగింది హైదరాబాద్ బ్యాటర్ల జోరు. ఒకరిని మించి మరొకరు రెచ్చిపోవడంతో ముంబై బౌలర్లు చేష్టలుడిగిపోయారు. 50, 100, 150, 200, 250..అలా చూస్తుండగానే రైజర్స్ స్కోరు కళ్లెంలేని గుర్రంలా పరుగెత్తింది. టాస్ కోల్పోయి బ్యాటింగ్ చేపట్టిన హైదరాబాద్‌కు ట్రావిస్ హెడ్ మెరుపు ఆరంభం ఇచ్చాడు. మొదటి మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కని కసితో ఉన్న హెడ్ తన సంచలన ఇన్నింగ్స్‌ను ఫోర్‌తో తెరదీశాడు. రెండో ఓవర్లోనే టిమ్ డేవిడ్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయాడు. దానిని సద్వినియోగం చేసుకున్న అతడు ఎంపాక వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్లో 22 పరుగులు రాబట్టాడు. ఐదో ఓవర్లో మయాంక్ (11)ను హార్దిక్ అవుట్ చేయడంతో 45 పరుగుల మొదటి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. మరోవైపు హెడ్..హార్దిక్ ఓవర్లోనే హ్యాట్రిక్ బౌండ్రీలతో దుమ్ము రేపాడు. వచ్చీ రావడంతో అభిషేక్ శర్మ కూడా సిక్సర్ బాదాడు. .కొట్జీ వేసిన ఈ ఆరో ఓవర్లో హెడ్ మరింత చెలరేగి 4,4తో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ చేరాడు. ఈ నేపథ్యంలో తక్కువ బంతుల్లో అర్ధ శతకం చేసిన సన్‌రైజర్స్ బ్యాటర్‌గా వార్నర్ రికార్డును ట్రావిస్ బద్దలు గొట్టాడు. పవర్ ప్లే ముగిసే సరికి హైదరాబాద్ 81/1తో పటిష్ట స్థితిలో నిలిచింది. రైజర్స్ స్కోరు ఏడో ఓవర్లోనే సెంచరీని దాటింది. అయితే ఎనిమిదో ఓవర్లో హెడ్ సంచలన ఇన్నింగ్స్‌కు కొట్జీ ముగింపు పలకడంతో ముంబై కాస్త ఊరట చెందింది. కానీ అభిషేక్ శర్మతోపాటు మార్‌క్రమ్ కూడా విరుచుకుపడడంతో ముంబై మరోసారి బేజారెత్తింది. ఎంపాక బౌలింగ్‌లో 6,6తో 16 బంతుల్లోనే అభిషేక్ అర్ధ శతకం పూరించాడు. ఫలితంగా కొద్ది బంతుల క్రితమే హెడ్ నెలకొల్పిన రికార్డును అభిషేక్ తిరగ రాశాడు. కొద్దిసేపటికే అభిషేక్ ఇన్నింగ్స్‌కు పియూష్ తెరదించాడు. ఆపై మార్‌క్రమ్‌కు పించ్ హిట్టర్ క్లాసెన్ తోడవడంతో అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. దీంతో 15వ ఓవర్లోనే హైదరాబాద్ స్కోరు డబుల్ సెంచరీ దాటింది. క్లాసెన్ 23 బంతు ల్లో హాఫ్‌సెంచరీ చేశాడు.. బుమ్రా వేసిన 19వ ఓవర్లో, ములానీ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో క్లాసెన్ విజృంభించడంతో హైదరాబాద్ ఐపీఎల్‌లో రికార్డు స్కోరు నెలకొల్పింది.

స్కోరుబోర్డుజి

సన్‌రైజర్స్: మయాంక్ (సి) డేవిడ్ (బి) హార్దిక్ 11, హెడ్ (సి) నమన్ (బి) కొట్జీ 62, అభిషేక్ (సి) నమన్ (బి) పీయూష్ 63, మార్‌క్రమ్ (నాటౌట్) 42, క్లాసెన్ (నాటౌట్) 80, ఎక్స్‌ట్రాలు: 19బీ మొత్తం: 20 ఓవర్లలో 277/3బీ వికెట్ల పతనం: 1-45, 2-113, 3-161బీ బౌలింగ్: క్వెనా మఫాక 4-0-66-0, హార్దిక్ 4-0-46-1, బుమ్రా 4-0-36-0, కొట్జీ 4-0-57-1, పియూష్ చావ్లా 2-0-34-1, ములాని 2-0-33-0.

ముంబై: రోహిత్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 26, ఇషాన్ (సి) మార్‌క్రమ్ (బి) షాబాజ్ 34, నమన్ (సి) కమిన్స్ (బి) ఉనాద్కట్ 30, తిలక్ (సి) మయాంక్ (బి) కమిన్స్ 64, హార్దిక్ (సి) క్లాసెన్ (బి) ఉనాద్కట్ 24, టిమ్ డేవిడ్ (నాటౌట్) 42, షెపర్డ్ (నాటౌట్) 15, ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 246/5బీ వికెట్ల పతనం: 1-56, 2-66, 3-150, 4-182, 5-224బీ బౌలింగ్: భువనేశ్వర్ 4-0-53-0, ఉనాద్కట్ 4-0-47-2, షాబాజ్ 3-0-39-1, కమిన్స్ 4-0-35-2, ఉమ్రాన్ 1-0-15-0, మయాంక్ మార్కండే 4-0-52-0.

# పెళ్లింట విషాదం

తెల్లవారితే పెళ్లి జరుగుతుందని భావించిన ఆ కుటుంబం ఇప్పుడు కల్యాణ మండపంలో కాకుండా ఆస్పత్రిలో కొందరు తమ బంధువుల మృతదేహాల వద్ద మరికొందరు క్షతగాత్రుల వద్ద పడిగాపులు పడుతున్నారు. మెదక్ జిల్లా అందోల్ మండలం మాన్‌సాన్‌పల్లి శివారు మూలమలుపు వద్ద పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో వరుడు తరుపున బంధువులు ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో చిన్నారులతో సహా 20 మంది వరకు గాయపడ్డారు. జిల్లాలోని పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన సుంద పోచయ్య-శ్యామమ్మ కుమారుడు రాములుకు సంగారెడ్డి జిల్లా అందోలు పట్టణానికి చెందిన పూజారి యాదయ్య కుమార్తెతో గురువారం పెళ్లి జరగనుండగా.. బంధువులంతా వచ్చేశారు. ఇంట్లో పెళ్లి సందడి నెలకొనగా.. వారి ఆచారం ప్రచారం పతానం అనే కార్యక్రమం జరిపి వధువు.. వరుడి ఇంటికి తీసుకువచ్చేందుకు సుమారు 29 మంది వరుడి తరఫు బంధువులు ఓ ట్రాక్టర్‌లో వధువు గ్రామానికి బయలుదేరారు. అయితే, ఇందులో ముగ్గురికి అదే చివరి ప్రయాణం అవుతుందని ఊహించలేదు. మార్గమధ్యలో సంగారెడ్డి జిల్లా అందోలు మండలం మన్‌సాన్‌పల్లి శివారులోని మూలమలుపు వద్ద.. అతి వేగంతో ఉన్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తా కొట్టింది. దీంతో బాచారం గ్రామానికి చెందిన రావుగారి బూదమ్మ(52), జెట్టిగారి సంగమ్మ(45) చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావుగారి ఆగమ్మ(45) చనిపోయారు. సుమారు 20 మంది వరకు గాయపడగా.. ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. రెండేళ్ల చిన్నారితో సహా పలువురు చిన్నారులూ గాయపడటంతో ఆ ప్రాంతం అంతా రోదనలతో నిండిపోయింది. ట్రాక్టర్ ఒక్కసారిగా బోల్తా పడటంతో ఏం జరిగిందో అర్థం అయ్యే లోపల ఇద్దరు చనిపోయారు. ఆగమ్మ అనే మహిళ ఆస్పత్రిలో కన్నుమూసింది. పెండ్లి కుమారుని అమ్మమ్మ, చిన్నమ్మకు కూడా తీవ్ర గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు.

మూగపోయిన వరుడి ఇల్లు

నూతన వధువును తీసుకొచ్చేందుకు వెళ్లిన బంధువులు చనిపోయారనే విషయం తెలియగానే రెండు ఊర్లలో విషాదం అలుముకున్నది. వరుడి ఇంటి వద్ద ఉన్న వారంతా సంఘటనా స్థలానికి, అక్కడి నుంచి ఆస్పత్రులకు వెళ్లడంతో ఆ ప్రాంతమంతా బోసిపోయింది. చనిపోయిన వారి మృతదేహాలు జోగిపేట ఏరియా ఆస్పత్రిలో ఉండగా, గాయపడిన వారిలో కొందరిని సంగారెడ్డి ఏరియా ఆస్పత్రికి, హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

నెలరోజుల క్రితమూ..

సరిగ్గా నెల రోజుల క్రితం శుభకార్యానికి వెళ్లి వస్తూ ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృత్యువాత పడ్డారు. ఆ ఘటన మరువక ముందే శుభకార్యానికి వెళ్తూ మరో ముగ్గురు చనిపోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# మౌలిక వసతులతోనే సత్వర న్యాయం

## కోర్టుల్లో పితృస్వామ్యం అవశేషాలు బాధాకరం
## యువ న్యాయవాదులు మార్పు కోరుతున్నారు
## మహిళా జడ్జీల సంఖ్య పెరగడం శుభపరిణామం
## హైకోర్టు నూతన భవనానికి భూమిపూజ

హైదరాబాద్, మార్చి 27 (అక్షరం న్యూస్):
మౌలిక వసతులతో కూడిన కోర్టులు ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు దోహదపడతాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. అయితే దేశంలోని అనేక కోర్టుల్లో మౌలిక వసతులు లేవని, ఇప్పటికీ పితృస్వామ్య వ్యవస్థలోని అవశేషాలు మిగిలి ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కోర్టు ఆవరణల్లో మహిళలకు కనీసం విడిగా మరుగుదొడ్లు కూడా ఉండటం లేదని చెప్పారు. ఇలాంటి సమస్యలన్నీ తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణం ద్వారా పరిషారం కావాలని ఆకాంక్షించారు. బుధవారం ఆయన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో వంద ఎకరాల్లో నిర్మించనున్న నూతన హైకోర్టు భవనాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ ఎస్వీ భట్టి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధే పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ 32 జిల్లా కోర్టులకు ఈ-సేవా కేంద్రాలను ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. జిల్లా కోర్టుల్లోనే కాకుండా హైకోర్టుల్లో సైతం మౌలిక వసతులు లేవని 'సెంటర్ ఫర్ రిసెర్చ్ అండ్ ప్లానింగ్' నివేదిక తెలిపిందని వివరించారు. దేశవ్యాప్తంగా కోర్టుల్లో సామాజిక పరివర్తన దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇటీవల కాలంలో జిల్లా కోర్టుల్లో జడ్జీలుగా సగానికిపైగా మహిళలు పదవులను అధిష్ఠించడం శుభపరిణామమని చెప్పారు. తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాన్ని అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. న్యాయవాదులకు చాంబర్లు, వాద, ప్రతివాదులతో చర్చించుకునేందుకు కౌన్సెలింగ్ గదులు, ఇతర మహిళలకు విడిగా చాంబర్లు, జూనియర్ న్యాయవాదులకు వసతుల కల్పన వంటివి ఉండేలా చూడాలని సూచించారు. వాహనాల పార్కింగ్, పర్యావరణ పరిరక్షణ వంటివి ఉండాలని అభిలషించారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, పిల్లలకు పాలిచ్చే ప్రత్యేక గదులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. కోర్టు అనేది ప్రజా ప్రాంగణమని, ఇకడే ప్రజల ఆలోచనలు, విలువలు, హక్కులు, విధులు, బాధ్యతలు, న్యాయం వంటివి కేంద్రీకృతంగా న్యాయ ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

మహనీయులను స్మరిస్తూ..
ఇకడి హైకోర్టు నుంచి న్యాయమూర్తులుగా జస్టిస్ కోకా సుబ్బారావు రాజ్యాంగపరమైన దృష్టితో అనేక తీర్పులు వెలువరించారని జస్టిస్ చంద్రచూడ్ గుర్తుచేసుకున్నారు. జస్టిస్ చిన్నప్పరెడ్డి అత్యంత తెలివైన సోషల్‌విజన్‌తో దేశంలో ఎమర్జెన్సీ కాలంలో కీలక తీర్పులు చెప్పారని శ్లాఘించారు. జస్టిస్ జీవన్‌రెడ్డి మేధోమథనంతో అన్ని న్యాయకోణాలను విశ్లేషించిన మహనీయుడని కొనియాడారు. జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి వంటి మహనీయులు రాజ్యాంగపరమైన అనేక కీలక చారిత్రక తీర్పులను వెలువరించారని కీర్తించారు. రాజకీయాల నుంచి న్యాయవాద, ఇతర వృత్తుల్లోకి వచ్చిన యువత మార్పు కోరుతున్నదని పేర్కొన్నారు.

పర్యావరణహితం హైకోర్టు నిర్మాణం: జస్టిస్ పీఎస్ నరసింహ
తెలంగాణ హైకోర్టు భవానాల నిర్మాణం పర్యావరణహితం సాగాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ సూచించారు. కోర్టుల్లో కన్సల్టేషన్ రూమ్‌లు, మీటింగ్ చాంబర్లు, మెడికల్‌క్లినిక్ లాంటివి ఉండాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే మాట్లాడుతూ.. హైకోర్టు భవనాల నిర్మాణం కోసం అడిగిన వెంటనే భూమి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, అడిషనల్ సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్‌కుమార్, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఏఏజీలు తేరా రజనీకాంత్‌రెడ్డి, ఇమ్రాన్‌ఖాన్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రావు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డీవై చంద్రచూడ్ బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ చంద్రచూడ్, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు టీటీడీ ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ప్రధాన న్యాయమూర్తులకు వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆయన శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో టీటీడీ, వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంరక్షిస్తూ డిజిటలైజ్ చేస్తున్న తాళపత్రాలను పరిశీలించారు.

# రైల్వే ట్రాక్ పై ప్రేమ జంట ఆత్మహత్య

బాసర : బాసర రైల్వే ట్రాక్పై ప్రేమ జంట ఆత్మహత్య కలకలం లేపింది.బుధవారం నాగర్సోల్ నుండి నర్సాపూర్ వెళ్లే ట్రైన్ కింద పడి ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన యువతిగా గుర్తించారు.

నిషిత డిగ్రీ కాలేజీలు చదువుతున్నట్లు ఐడి కార్డు ద్వారా తెలుస్తోంది. మృతుడి వివరాలు తెలియ రావడం లేదు. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకొని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ 8వ జాబితా విడుదల

మధ్యప్రదేశ్ రాష్ట్ర అభ్యర్థులు
గుణ: రావు యద్వేంద్ర సింగ్
దామోహ్: తావర్ సింగ్ లోధి
విదిశ నుంచి ప్రతాప్ భాను శర్మ
జార?ండ్ ఎంపీ అభ్యర్థులు
కుంటి (ఎస్టీ) నుంచి కాళీచరణ్ ముండా
లోహర్ధగ (ఎస్టీ) నుంచి సుఖ్‌దేవ్ భగత్
హజారిబాగ్ నుంచి జై ప్రకాశ్ భాయ్ పటేల్
ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభ్యర్థులు
ఘజియాబాద్ నుంచి డాలీ శర్మ
బులంద్ షహర్ (ఎస్సీ) నుంచి శివరాం వాల్మీకి
సీతాపూర్ నుంచి నకుల్ దూబే
మహారాజ్‌గంజ్ నుంచి వీరేంద్ర చౌదరి.కాగా, 543 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఏడు దశల్లో ఏప్రిల్ 19న ఎన్నికలు ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. 1వ దశ పోలింగ్ ఏప్రిల్ 19న రెండో దశ పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 26, మే 7న మూడో దశ, మే 13న నాలుగో దశ, మే 20న 5వ దశ, మే 25న 6వ దశ, జూన్ 1న చివరి, 7వ దశ ఎన్నికలు జరుగుతాయి.

# 79 శాతం మద్దతు ఎన్డీయేకే..

ఉండదని తమిళనాడుకు చెందిన 48.5 శాతం అభిప్రాయం వ్యక్తం చేశారు.

రామమందిరం అంశం..
మౌలిక వసతలు అభివృద్ధి పనులు నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా 38.11 శాతం మంది అభిప్రాయపడ్డారు. డిజిటల్ ఇండియా ఇనీషియేటివ్ కీలకమని 26.41 మంది, ఆత్మనిర్భర్ భారత్ అతిపెద్ద అచీవ్‌మెంట్ అని 11.46 శాతం మంది అభిప్రాయపడ్డారు. హిందీ భాషా ప్రాంతాల నుంచి 30.04 శాతం మంది రామమందిరం కలల సాకారమే మోదీ సాధించిన అతిపెద్ద విజయంగా పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన అంశంగా రామమందిర్ అంశం నిలుస్తుందని దేశవ్యాప్తంగా స్పందించిన వారిలో 57.16 శాతం అభిప్రాయపడగా, 31.16 శాతం ఇందుకు భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రధానిగా టాప్ ఛాయెస్..
ప్రధాన మంత్రిగా ఎవరైతే బాగుంటుందని అనుకుంటున్నారనే ప్రశ్నకు 51.06 శాతం మంది మోదీ వైపే మొగ్గుచూపారు. 46.45 శాతం మంది రాహుల్ గాంధీ వైపు మొగ్గు కనబరిచారు. ఒక్క కేరళలో మాత్రం 50.59 శాతంతో రాహుల్ ఒకింత ఆధిక్యత కనబరిచారు.
అభివృద్ధికి పెద్దపీట...
ఆసక్తికరంగా 80.5 శాతం మంది కుల సమీకరణలు, అభ్యర్థుల ప్రొఫైల్, ఉచితాలు కంటే అభివృద్ధి వైపు ఆసక్తి కనబరిచారు. అభివృద్ధే ఓట్లను ప్రభావితం చేసే ప్రధాన అంశమవుతుందన్నారు. 2024లోనూ మోదీ వేవ్‌ను 'ఇండియా' కూటమి అధిగమించలేదని బీజేపీ పాలిత రాష్ట్రాలే కాకుండా బీజేపీయేతర రాష్ట్రాల్లోనూ 60.33 శాతం అభిప్రాయపడ్డారు. మోదీ వేవ్‌ను 'ఇండియా' కూటమి నియంత్రించ గలదని సర్వేలో పాల్గొన్న వారిలో 32.28 శాతం మంది పేర్కొన్నారు. విపక్ష కూటమికి విజన్ లేదని, నాయకత్వం లేదని, ప్రధాని పదవిని ఆశిస్తున్న నేతలు ఇబ్బడిముబ్బడిగా ఉన్నారని 48.25 శాతం మంది తేల్చేశారు.
భారత్ జోడో ప్రభావం..

సర్వేలో పాల్గొన్న వారిలో 54.76 శాతం మంది రాహుల్ గాంధీ "భారత్ జోడో యాత్ర" ప్రభావం కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను మెరుగుపరచలేదని అభిప్రాయపడగా, 38.21 శాతం మాత్రం రాహుల్ యాత్రతో కాంగ్రెస్ గెలిచే సీట్ల సంఖ్య పెరగవచ్చున్నారు.
మోదీ సర్కార్ అతిపెద్ద వైఫల్యం ఏమిటంటే..
నరేంద్ర మోదీ ప్రభుత్వం అతిపెద్ద వైఫల్యంగా దేనిని భావిస్తున్నారని అడిగినప్పుడు 32.86 శాతం మంది మణిపూర్‌లో హింసాకాండను సమర్థవంతంగా ఎదుర్కోలేదని అభిప్రాయపడ్డారు. ఇతర అంశాల్లో ఇంధనం ధరల పెరుగుదల (26.2శాతం), నిరుద్యోగం (21.3 శాతం), ద్రవ్యోల్బణం (19.6) ఉన్నాయి. హిందీ భాషా రాష్ట్రాల్లో 36.7 శాతం మందిని నిరుద్యోగం అంశం ఆందోళన కలిగిస్తోందని చెప్పగా, తమిళనాడు నుంచి సర్వేలో పాల్గొన్న వారిలో 41.79 శాతం మంది ధరల పెరుగదల అంశం ఆందోళన కలిగిస్తోందన్నారు.
మధ్యతరగతి వర్గం పరిస్థితి, మోదీ హామీలపై..

మోదీ ప్రభుత్వంలో మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయా అనే ప్రశ్నకు 47.8 శాతం మంది సానుకూలంగా స్పందించగా, 46.1 శాతం మంది ప్రతికూలంగా స్పందించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చినట్టు 51.08 శాతం మంది అభిప్రాయపడగా, 42.97 శాతం మంది విభేదించారు.
అవినీతి అంశంపై...
మోదీ ప్రభుత్వంలో అవినీతికి కళ్లెం పడిందని సర్వేలో పాల్గొన్న వారిలో 60.4 శాతం మంది నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేయగా, 56.39 శాతం మంది మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి పట్టం కట్టారు. సరిహద్దు సమస్య విషయంలో చైనాతో వ్యవహరిస్తున్న తీరును 65.08 మంది సమర్థించగా, బీజింగ్‌తో మోదీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై 21.82 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంగ్లీషు, హిందీ, మలయాళం, కన్నడం, తమిళం, తెలుగు, బంగ్లా, మరాఠీలోని ఆసియా న్యూస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ సర్వేను మార్చి 13-17 మధ్య నిర్వహించారు. 7.59 లక్షల మంది సర్వేలో పాల్గొన్నారు. ఏడు విడతల లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో ప్రారంభమై జూన్ 4న ఫలితాల వెల్లడితో ముగియనున్నాయి.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలన?

## జైలు నుంచి పాలన ఉండదన్న ఎల్జీ సక్సేనా వ్యాఖ్యలపై ఆప్ మండిపాటు

న్యూఢిల్లీ, మార్చి 27: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించే యోచనలో కేంద్రం ఉన్నదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా చేసిన వ్యాఖ్యల వెనుక మర్మమిదేనని ఆమ్ ఆద్మీ పార్టీ భావిస్తున్నది. మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టు అయినప్పటికీ జైలు నుంచే కేజ్రీవాల్ పాలన కొనసాగిస్తారని ఆప్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, 'జైలు నుంచి పాలన జరగదని ఢిల్లీ ప్రజలకు హామీ ఇస్తున్నా' అని ఎల్జీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.
ఏ నిబంధన ప్రకారం విధిస్తారు: ఆప్
ఎల్జీ వీకే సక్సేనా వ్యాఖ్యలపై ఆప్ తీవ్రంగా స్పందించింది. ఒకవేళ రాష్ట్రపతి పాలన విధిస్తే.. అది రాజకీయ ప్రతీకారం వల్లనే అనేది స్పష్టమవుతుందని మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. ఏ నిబంధనతో రాష్ట్రపతి పాలన విధిస్తారని ప్రశ్నించారు.



# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

వెంటనే తనను విడుదల చేస్తూ మధ్యంతర ఉపశమనం కల్పించాలని కేజ్రీవాల్ కోర్టును కోరారు. ఆధారాల కోసం తనను అరెస్టు చేయలేదని, కేవలం తనను, తన పార్టీని నిర్వీర్యం చేయడానికే అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల వేళ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. కాగా, కేజ్రీవాల్ పిటిషన్‌పై స్పందించేందుకు తమకు మూడు వారాల సమయం కావాలని ఈడీ తరఫున వాదించిన అడిషినల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టును కోరారు. అయితే, కేవలం పిటిషన్‌పై విచారణను వాయిదా వేసేందుకు ఎక్కువ సమయం అడుగుతున్నారని సింఘ్వి అభ్యంతరం తెలిపారు. చివరకు ఏప్రిల్ 2 లోగా స్పందన తెలియజేయాల్సిందిగా ఈడీని కోర్టు ఆదేశిస్తూ ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 3కు వాయిదా వేసింది. కాగా, కోర్టు ప్రాంగణంలో నిరసనలు తెలిపితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ హెచ్చరించారు. కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా జిల్లా కోర్టుల్లో నిరసనలకు ఆమ్ ఆద్మీ పార్టీ లీగల్ సెల్ పిలుపునివ్వడంతోఆయన ఈ విధంగా స్పందించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా కోర్టుల్లో ఎలాంటి నిరసనలు తెలపవద్దని న్యాయవాదులకు సూచించింది.

అమెరికా స్పందనపై భారత్ తీవ్ర అభ్యంతరం
అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు విషయమై అమెరికా చేసిన ప్రకటనపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర విదేశాంగ శాఖ కార్యాలయానికి అమెరికా దౌత్యవేత్త, తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బెనాను పిలిపించి నిరసన తెలిపింది. దౌత్య సంబంధాల్లో ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని, తోటి ప్రజాస్వామ్య దేశాల పట్ల ఈ బాధ్యత మరింత ఎక్కువ ఉంటుందని పేర్కొన్నది.

ఢిల్లీ ఆప్ నేత నివాసంలో ఈడీ సోదాలు
మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఢిల్లీలో ఆప్ నేత దీపక్ సింగ్లాకు చెందిన ప్రాంగణాల్లో ఈడీ బుధవారం సోదాలు చేపట్టింది. కొన్ని ఆర్థిక అక్రమాల ఆరోపణలకు సంబంధించి తనిఖీలు చేపట్టినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, దీపక్ సింగ్లా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విశ్వాస్ నగర్ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా పోటీచేశారు.

# ప్రభుత్వం చేతకానితనంతో సాగునీరు అందడం లేదు

**-రైతు పక్షాన పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష**
**- ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి**
**- మాజీ మంత్రి, పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 27 అక్షరం న్యూస్!**

రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనంతో రైతాంగానికి సాగునీరు అందించలేక పోతున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బుధవారం పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. ముందుగా నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు.మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..సాగునీరు అందక ఏసంగి పంటలు ఎండిపోయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారురైతులను మోసగించిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. రైతులు ఎండిపోయిన పంటలను తగలపెట్టుకుంటున్నారని మరికొంత మంది రైతులు సచ్చిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు.ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసగిచ్చిందన్నారు. కవులు చేసిన రైతులు కనీసం కౌలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.15 వేల సాయం, రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన లో రైతులు సుఖశాంతులతో ఉన్నారని ఏ ఒక్క



ఎకరం కూడా ఎండిపోలేదని పంట విస్తీర్ణం కూడా జరిగిందని వివరించారు.బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్నామని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 30 ఉదయం 8 గంటల నుంచి 31 సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు.రైతు నిరసన దీక్ష లో జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, మేకల కుమార్, సలెంద్ర రాములు, కిట్టు, ధర్మపురి, ఉప్పు రాజ్ కుమార్, పుదరి చంద్రశేఖర్, శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక నామ..

**అరుదైన రికార్డు సృష్టించిన ఎంపీ నామ ..**
**పార్లమెంట్ కు 88.3 శాతం హాజరు..**
**వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు సంధించిన నామ..**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు అరుదైన రికార్డు నెలకొల్పారు. 17వ లోక్ సభకు తెలంగాణ నుంచి అత్యధిక రోజులు హాజరైన ఎంపీల్లో నామ నాగేశ్వరావు టాప్ లో ఉన్నారు. మొత్తం 273 రోజులకుగాను 241 రోజులు (శాతం 88.3) ఆయన సభకు హాజరై.. వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు అడిగారు. నామా తర్వాత ఎక్కువ రోజులు హాజరైన వారిలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఉన్నారు. ఈయన 240 రోజులు హాజరై.. 78 ప్రశ్నలు మాత్రమే అడిగారు. తెలంగాణ నుంచి అత్యధికంగా ప్రశ్నలు అడిగిన బీఆర్ఎస్ లోక్ సభ సభ్యుల్లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఉన్నారు. ఆయన 194 రోజుల్లో 345 ప్రశ్నలు అడిగారు. తెలంగాణ ప్రాంత సమస్యలను ఖమ్మం జిల్లా ప్రజల ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్లమెంటులో గళం ఎత్తి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటులో 88.3 % శాతం హాజరై తెలంగాణ, ఖమ్మం ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడి నెరవేర్చిన నేత నామ నాగేశ్వరావుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. పార్టీలకు అతీతంగా ఆదరించి, మళ్లీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించుకొని ఖమ్మం జిల్లా, తెలంగాణ ప్రయోజనాల కోసం మీ సేవలను పొందుతామని ప్రజలు అంటున్నారు. ఎంపీ పదవికి వన్నె తీసుకురావడమే కాదు తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు కోసం పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతుకను వినిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాన్ని మరింతగా పెంచిన నాయకుడు నామ నాగేశ్వరరావు అని ప్రశంశలు అందుకుంటున్నారు. ఎన్నో సమస్యల పై ఎన్నో బిల్లుల పై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో



పాల్గొని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అద్భుతంగా మాట్లాడిన నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రెండవ పట్టణ పోలీసులు నిరవహించిన తనిఖీల్లో రూ.2.14,500 స్వాధీనం



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చి.27/ అక్షరం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలమేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సూచనల మేరకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా 2వ పట్టణ పోలీసులు చుంచుపల్లి మండలం సరిహద్దులో నిర్వహించిన తనిఖీలో ఒక వ్యక్తి తన వద్ద రెండు లక్షల(2,14,500/-) పద్నాలుగు వేల ఐదు వందల రూపాయలు నగదును ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న క్రమంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని 2వ పట్టణ పోలీసులు తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ యంపి మలోత్ కవిత



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 27(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రము లో ని కోమట్లగూడెం నేతకానీ కాలనీ లో మృతి చెందిన జనగాం నారాయణ మృతి కుటుంబ సభ్యులను బుధవారం టిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ మాజీ సభ్యులు మలోత్ కవిత పరామర్శించి ఓదార్చారు మండల కేంద్రము లో కోమట్లగూడెం నేతకానీ కాలనీ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జనగాం నారాయణ సోమవారం ఉదయం 10 గంటలసమయలో గుండె పోటు తో వ్యక్తి మృతి చెందారు బుధవారం బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ మాజీ సభ్యులు మలోత్ కవిత మృతి కుటుంబాన్ని పరామర్శించారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ప్రధాన కార్యదర్శి (మాజీ సర్పంచ్) ఇస్లావత్ బాలాజీ (బాలకృష్ణ) గోగ్గెల సుగుణ ఉప సర్పంచ్ లు జెజ్జరి నర్సింహం రావు మాదారాపు సతీష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకటేశ్వర్లు మండల యూత్ కార్యదర్శి దుర్గం సాంబయ్య ఉమ్మడి మండలాల సహకార సంఘం డైరెక్టర్ దుర్గం సమ్మయ్య మండల సోషల్ మీడియా జనగాం రవి మండల నాయకులు దుర్గం నారాయణ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సురేష్ కి ఘన నివాళులర్పించిన... ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా మార్చి 27 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం దశదిన కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, బోర్ర రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ,మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, భూక్య లాలు నాయక్, వీరు నాయక్, సేవ్య, లచ్చిరామ్ నాయక్, చౌడం నరసింహారావు, నల్లమల శివకుమార్, తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత




**పెద్దపల్లి రూరల్ మార్చ్ 27 అక్షరం న్యూస్**

హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో కిడ్నీ మరియు లివర్ వ్యాధికి చికిత్స పొందుతున్న గోపయ్యపల్లే గ్రామానికి చెందిన ఎంసాని నితీష్ కు ముఖ్యమంత్రి సహాయ నిది కోసం ఎమ్మెల్యే విజయరామారావు ను కోరగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఎల్వోసి ని ఇప్పించి వారికి సహాయం చేశారు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయరామారావు కు మరియు దీనికి కృషి చేసిన కౌన్సిలర్ బుతగడ్డ సంపత్ కు కృతజ్ఞతలు తెలిపారు

# సునీతమ్మ స్వచ్ఛద సేవా సంస్థ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా శివరామకృష్ణ

**మెదక్, బ్యూరో,**
**హత్నూర ,మార్చ్,27( అక్షరం న్యూస్):**




సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సునీతమ్మ స్వచ్ఛద సేవ సంస్థ అధ్యక్షులు బి.వి. శివశంకర్ రావు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్న షేరఖాన్ పల్లి గ్రామానికి చెందిన

కోటగల్ల శివరామకృష్ణ సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థహత్నూర మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించారు కోటగాళ్ల శివరామకృష్ణ మాట్లాడుతూ సునీతమ్మ స్వచ్ఛద సంస్థ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నాకు నియమించినందుకు సంస్థ కు ఎన్ని ఎడల ఆపదలో ఉన్న ప్రజలకు నాతోటి సహాయ సహకారాలు అందిస్తాను తన వంతు సేవా సహకారాలు అందిస్తాను అని సునీతమ్మ స్వచ్ఛద సేవ సంస్థ అధ్యక్షుడు శివశంకర్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఒక ప్రకటనలను తెలిపారు.

# కొత్తగూడెం జిల్లా కోర్టులో ఈ - సేవా కేంద్రం సేవలు ప్రారంభం

## ఈ - సేవా కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్







**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.27/ అక్షరం లీగల్ న్యూస్**

రాష్టం లోని అన్ని జిల్లా కోర్టులలో ఈ సేవా కేంద్రాల వసతుల కల్పనలో భాగంగా కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ సేవ కేంద్రాన్ని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి వై చంద్రచూడ్ గురువారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పి.ఎస్. నరసింహ, ఎస్. వి. భట్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, హైకోర్టు న్యాయమూర్తులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు తండ్రి.. ఇప్పుడు తల్లి...!! చివరికి అనాధలైన పిల్లలు...

**- దిక్కుతోచని స్థితిలో ఆ ముగ్గురు పిల్లలు...**

**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 27/అక్షరం న్యూస్:-**



తల్లిదండ్రుల మృతితో ఆ పిల్లలను రోడ్డున పడేశాయి. అనారోగ్యంతో రెండేళ్ల కిందట తండ్రి చనిపోగా.. అదే అనారోగ్యం తల్లిని పొట్టన పెట్టుకుంది.దీంతో ముగ్గురు చిన్నారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.వివరాల్లోకి వెళ్తే కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన దుర్గం ధర్మయ్య(45),శోభ(36) లకు ముగ్గురు పిల్లలు.2021లో ధర్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.అప్పటినుంచి పిల్లల బాగోగులు తల్లి శోభ చూసుకునేది.అంతలోనే ధర్మయ్య తల్లి కూడా మృతి చెందింది.కాగా కొద్ది రోజులుగా తల్లి శోభ కూడా మంచం పట్టింది.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం నాడు శోభ మృతి చెందింది.తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో చిన్నారులు అనాధలు అయ్యారు.దేవేందర్ ఇంటర్,అమర్ పదవ తరగతి,అఖిల ఎనిమిదవ తరగతి చదువుతున్నారు.పిల్లల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.దీంతో స్పందించిన మానవాత వాదులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ లు రూ.3500 లతో పాటు అర క్వింటా బియ్యం,అదేవిధంగా అంతర్యామి సేవ ఫౌండేషన్ కమిటీ సభ్యులు అంతక్రియల ఖర్చుల నిమిత్తం పిల్లలకు ఎనిమిది వేల రూపాయలను అందించారు.ఎవరూ లేని ఈ పిల్లలను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.దాతలు సాయం అందించాలనుకుంటే 7569670430 లో సంప్రదించాలని తెలిపారు

# పల్లె దావఖానాలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మిట్టపల్లి పల్లె దవాఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన...జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



**ఖమ్మం /తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)**

పల్లె దవాఖనలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, మిట్టపల్లి పల్లె దవాఖానా సిహెచ్ ఓ, ఎంఎల్ హెచ్ పి రాజశ్రీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ



**యాదాద్రి భువనగిరి మార్చి 27 (అక్షరం న్యూస్)**
ఇంటి పర్మిషన్ కోసం లంచం డిమాండ్ చేస్తూ పంచాయతీ సెక్రటరీ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ ఇంటి నిర్మాణ పర్మిషన్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు కిరణ్‌కు రూ. 3వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాముకాటుతో పదో తరగతి విద్యార్థి మృతి



**యాదాద్రి భువనగిరి మార్చి 27 (అక్షరం న్యూస్)**
యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పాముకాటుతో పదో తరగతి విద్యారి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఉమేశ్ అనే విద్యార్థి ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున పాము కాటేసింది. గమనించిన కుటుంబ సభ్యులు భువనగిరిలోని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఉమేష్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## లక్ష దాటిన లావాదేవీలపై నిఘా


**అన్ని రాష్ట్రాలకు ఎన్నికల సంఘం అదేశం**
**అభ్యర్థులు, వారి తరుపు బంధువులపై ఆంక్షలు**
**10 లక్షలు దాటితే బ్యాంకుల సమాచారం ఇవ్వాల్సిందే**



న్యూఢిల్లీ : ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నుంచి రూ.లక్ష దాటిన లావాదేవీలపై నిఘా ఉంచాలని రాష్ట్రాలకు ఈసీ లేఖ రాసింది. బ్యాంకు ఖాతాల నుంచి విత్‌డ్రా, డిపాజిట్ల వివరాలపై ఆరా తీయాలని సూచించారు. దేశవ్యాప్తంగా లోక్ సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మేరకు లేఖ రాశారు. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి రూ.లక్షకు పైగా లావాదేవీల వివరాలను తీసుకురావాలి. వాటిని విశ్లేషించే బాధ్యత సంబంధిత సిబ్బందికి అప్పగించాలి. ఎన్నికల సందర్భంగా ఒకే బ్యాంకు శాఖ నుంచి వివిధ బ్యాంకులకు నగదు బదిలీ అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

## బండ్లగూడ సీఐ, ఎస్ఐ సస్పెండ్

**ఉత్తర్వుల జారీ**




**హైదరాబాద్ మార్చి 27 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్‌లోని బండ్లగూడ సీఐ మొహమ్మద్ షాకిర్ అలీ,ఎస్ఐ వెంకటేశ్వర్, కానిస్టేబుల్ రమేష్‌లపై వేటు పడింది. వారి ముగ్గురిని మహిళా కానిస్టేబుల్? పిర్యాదు మేరకు విచారణ జరిపి సస్పెండ్? చేస్తున్నట్లు సీపీ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.కేసు దర్యాప్తులో అలసత్వం వహించారని మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుచేసిందన్నారు. దీనిపై విచారణ జరిపి వారి ముగ్గురిని సస్పెండ్? చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

# అందోల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..



### పల్టీ కొట్టిన పెళ్లి బృందం ట్రాక్టర్..
### ముగ్గురు అక్కడికక్కడే మృతి

**సంగారెడ్డి, మార్చి 27 (అక్షరం న్యూస్)**
సంగారెడ్డి జిల్లాలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి కూతుర్ని తీసుకెళ్లేందుకు ట్రాక్టర్‌పై వెళ్లిన ఓ బృందం కుటుంబాల్లో తీరని విషాదం మిగిలింది. ట్రాక్టర్ బోల్తా పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. 20 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది.
జోగిపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన పెళ్లి బృందం అందోల్ పట్టణంలో నుంచి పెళ్లి కూతురును తీసుకురావడానికి బయల్దేరారు. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ మాన్సాన్‌పల్లి దగ్గరికి రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.మరో 20మందికిపైగా గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రులను బాచారం గ్రామస్థులుగా గుర్తించారు. క్షతగాత్రులను జోగిపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఇటీవలే అందోల్ మీదుగా వెళ్లే జాతీయ రహదారి 161పై కారును ఓ లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

# కస్టమర్ కేర్ పేరుతో సైబర్ మోసం..

### అకౌంట్‌లో నుంచి రూ.50 వేలు మాయం


**బంజారాహిల్స్,మార్చి 27 (అక్షరం న్యూస్)**
ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన కార్డ్‌లెస్ మైక్‌లను ఎక్స్ఛేంజ్ చేసుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తిని సైబర్ నేరగాళ్లు బురిడి కొట్టించి డబ్బులు కాజేశారు. ఈ సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని ఇందిరానగర్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి సీహెచ్.శేఖర్ ఇటీవల అమెజాన్‌లో కార్డ్ లెస్ మైక్‌లుఆర్డర్ ఇచ్చాడు.అయితే అవి సంతృప్తికరంగా పనిచేయకపోవడంతో ఎక్స్ఛేంజ్ చేసుకోవాలని భావించాడు. దీనికోసం అమెజాన్ కస్టమర్ కేర్ నెంబర్ కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తుండగా ఓ వ్యక్తి వాట్సప్‌లో మెసేజ్ చేశాడు. తాము పంపించే లింక్‌లో వివరాలను నమోదు చేయాలని, ఆధార్ కార్డు, ఏటీఎం కార్డు తదితర వివరాలను నమోదు చేస్తే ఎక్స్ఛేంజ్ చేస్తారని నమ్మబలికారు.
దీంతో వారు సూచించిన లింక్‌లో వివరాలన్నీ నమోదు చేయగానే బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.50వేలు మాయమయ్యాయి. దీంతో తాను సైబర్




నేరగాళ్ల బారిన పడినట్లు గుర్తించిన బాదితుడు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### కన్నకూతురిపట్ల తండ్రి అసభ్య ప్రవర్తన..
# పోక్సో కేసు నమోదు

బంజారాహిల్స్,మార్చి 27 : మద్యం మత్తులో కన్నకూతురిపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ బస్తీలో నివాసం ఉంటున్న వ్యక్తి(39) గత కొంతకాలంగా మద్యానికి బానిసగా మారాడు. పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండడంతో పాటు భార్య వద్దనుంచి డబ్బులు వసూలు చేసి రోజంతా తాగుతూ అవారగా తిరుగుతున్నాడు. కాగా రెండ్రోజుల క్రితం మద్యం మత్తులో ఉన్న వ్యక్తి స్కూల్ నుంచి వచ్చిన తన కుమార్తె(7)ను దగ్గరకు పిలిచి అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు లైంగికదాడికి యత్నించాడు. దీంతో బాలిక అక్కడినుంచి పరిగెత్తి బయటకు వెళ్లింది. సాయంత్రం తల్లి ఇంటికి వచ్చిన తర్వాత జరిగిన విషయాన్ని చెప్పడంతో ఆమె ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.




# సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు నిరాశే..!

### తాత్కాలిక బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు..!

న్యూఢిల్లీ :ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు హైకోర్టులో నిరాశే ఎదురైంది. తాత్కాలిక బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు ఈడీకి ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువును ఇచ్చిన కోర్టు.. విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసులో ఈడీ ఢిల్లీ సీఎంను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టును వ్యతిరేకిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ఈడీ తరపున ఏఎస్‌జీ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు.ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈడీకి నోటీసులు జారీ చేసిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. మరోసారి కేసు విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ అరెస్టు చేసిన విధానం తప్పని.. సీఎంను విడుదల చేయాలని సింఘ్వీ వాదనలు కోర్టును కోరారు. కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనాన్ని కోర్టు పరిశీలిస్తుందని.. ప్రధాన పిటిషన్‌పై ఈడీకి నోటీసులు జారీ చేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తెలిపారు. కేజ్రీవాల్ మధ్యంతర ఉపశమనం కోరితే.. దాన్ని పరిశీలించవచ్చని కోర్టు పేర్కొంది. ఈడీ తరపు న్యాయవాది



## భారీ ఎన్‌కౌంటర్: ఇద్దరు మహిళలతోపాటు ఆరుగురు నక్సల్స్ మృతి

**చత్తీస్‌గడ్ మార్చి 27 (అక్షరం న్యూస్)**
ఛత్తీసగఢ్ రాష్ట్రంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.బీజాపూర్‌జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళతో సహా ఆరుగురు నక్సల్స్(మావోయిస్టులు) మరణించారు. బీజాపూర్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు అధికారులు వెల్లడించారు.
చికుర్‌బత్తి – పుస్నాక సమీపంలోని అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పుల ఘటన జరిగింది.
డిస్ట్రిక్ రిజర్వ్ గాం , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కోబ్రా దళానికి చెందిన సిబ్బంది కలిసి యాంటీ నక్సల్‌ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ క్రమంలోనే భద్రతా సిబ్బందిపై నక్సల్స్ కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించినట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్‌తెలిపారు.'కాల్పుల ఆగిన తర్వాత ఘటనా స్థలం నుంచి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాం. భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలకు కూడా తీసున్నాం. కాల్పుల్లో పలువురు నక్సలైట్లు గాయపడ్డారు. ఇంకా బీజాపూర్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి' అని ఐజీ సుందర్ రాజ్‌వెల్లడించారు. కాగా, బీజాపూర్ జిల్లా బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఈ స్థానానికి ఏప్రిల్ 19న తొలి విడతలోనే పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు యాంటీ–నక్సల్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.మరోవైపు, ఇటీవలే మహారాష్ట్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సలైట్లు మృతి చెందారు. మరణించిన నలుగురూ తెలంగాణ రాష్ట్ర కమిటీ మావోయిస్టులుగా అధికారులు గుర్తించారు. గడ్చిరోలి జిల్లాలో 60 కమాండర్లతో ఈ ఆపరేషన్‌జరిగిందని వెల్లడించారు.

## ప్రేమ విఫలమైందని యువకుని బలవన్మరణం..

**ఆసుపత్రిలో సూసైడ్ నోట్..**



**నిర్మల్, మార్చి 27 (అక్షరం న్యూస్)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద శాస్త్రినగర్ లో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కాంపౌండర్ గా పనిచేసే లక్ష్మణ్ అనే 25ఏళ్ల యువకుడు ప్రేమ విఫలమై ఆసుపత్రిలో సూసైడ్ నోట్ రాసి గుర్తుతెలియని పదార్థం తీసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో మృతుడి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. మృతుడు లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్. మూడు నెలల కాలం నుండి ఆస్పత్రిలో కాంపౌండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే ఆసుపత్రిలో పనిచేస్తున్న యువతితో కొంతకాలం నుండి ప్రేమ వ్యవహారం నడుస్తుండగా ఆ యువతి ఈమధ్య మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండడాన్ని చూసి జీర్ణించుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
సూసైడ్ నోట్ ఆధారంగా ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చి ఆస్పత్రిలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడితే ఉదయం వరకు తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. లక్ష్మణ్ ఆత్మహత్య చేసుకున్నాడా లేక చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారా అని బంధువులు ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు మాట్లాడుతూ.. లక్ష్మణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని సమాచారం రాగానే ఆస్పత్రికి వచ్చే పరిశీలించామని, మృతుని పక్కన దొరికిన సూసైడ్ నోట్ ఆధారంగా ప్రేమ విఫలమైందనే డిప్రెషన్ తో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని, వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. మృతుడి బంధువు మాట్లాడుతూ%॰ా% లక్ష్మణ్ చనిపోయిన విషయం తమకు ఆలస్యంగా తెలిపారని, తాము రాకముందే ఎందుకు అక్కడి నుండి శవాన్ని తరలించారని, తమకు మృతి విషయంలో అనుమానాలు ఉన్నాయన్నారు.

## జనగామ జిల్లాలో దంపతుల ఆత్మహత్య




**జనగామ, మార్చి 27 (అక్షరం న్యూస్)**
జనగామ జిల్లాలో దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుని భార్యభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన జనగామలో ఇవాళ చోటుచేసుకుంది.పట్టణ పరిధిలోని వీవర్స్ కాలనీకి చెందిన సెల్వరాజ్, భాగ్యలక్ష్మి భార్యభర్తలు. వారు జీవనోపాధి కోసం చెన్నై నుంచి జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీకి వలస వచ్చారు. కాగా, కొన్నాళ్ల నుంచి వారి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన దంపతులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. అనంతరం కాలిన గాయాలతో సెల్వరాజ్, భాగ్యలక్ష్మి దంపతులు స్పాట్‌లోనే ప్రాణాలు విడిచారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఆర్ నగర్‌లో రూ.13 లక్షల హవాలా నగదు పట్టివేత



**హైదరాబాద్ మార్చి 27 (అక్షరం న్యూస్)**
ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతుండటంతో భారీగా మద్యం, నగదు పట్టుబడుతున్నది. తాజాగా ఎస్ఆర్‌నగర్ పరిధిలో భారీగా హవాలా నగదు పట్టుబడింది. కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి వద్ద రూ.13 లక్షల హవాలా సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అనాధ పిల్లలకు అండగా నిలిచిన అమృత మల్టిస్పెషలిటి హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు దంపతులు

- స్నేహలత ,సంధ్యలత ఆశ్రమ అనాధ బాల బాలికలు సుమారు 40 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్,స్టేషనరీ పంపిణీ
- నదాన్ పరిందే ఫౌండేషన్ మ్యాన్ కైండ్ ఫార్మసీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.27/ అక్షరం న్యూస్

నాధాన్ పరిందే ఫౌండేషన్ ఆఫ్ మ్యాన్ కైండ్ ఆధ్వర్యంలో ప్రముఖ అమృత మల్టిస్పెషాలిటి ఆస్పత్రి అధినేత డాక్టర్ బాబూరావు ఎం.డి.చెస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ జయ ఎం.డి. ( సుగర్ స్పెషలస్టు) దంపతులు శ్రీ స్నేహలత ,సంధ్యలత అనాధ బాల బాలికల ఆశ్రమంలో దాదాపు 40 మంది చిన్నారులకు డాక్టర్ జయ ఎం.డి , డాక్టర్ బాబురావు స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ పంపిణీ చేసి తమ ఔదార్యాన్నీ చాటారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ... చిన్నారుల చదువుకు తమ వంతు చేయూత అందించేందుకు స్కూల్ బ్యాగ్ లు అందజేయడం జరిగిందన్నారు. చిన్నారులు మంచి గా చదువుకుని భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోవు కాలంలోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత హాస్పిటల్ సిబ్బంది, నదాన్ పరిందే ఫౌండేషన్- మాన్కైండ్ ఫార్మసీ కొత్తగూడెం మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మెడికల్ రెప్రజెంటేటివ్ అరుణ్ కుమార్, అమృత రావు, మాధుర్య అక్షర రావు, ఆశ్రమం అధినేత సముద్రాల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 27(అక్షరం న్యూస్) ఈ రోజు కొత్త గూడ మండలం వెలుబెల్లి గ్రామానికి చెందిన గట్టి శ్రీధర్ - రచన ల వివాహానికి గంగారాం మండలం లోని కోమట్ల గూడెం గ్రామానికి చెందిన పునెం మధు చందర్ ల వివాహానికి ఇదే గ్రామానికి చెందిన గిరగాని రవి - హేమలత ల కుమారుల పంచే కట్టు కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు మాజీ కేంద్ర మంత్రి వర్యులు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అదృశ్యమైన వ్యక్తి.. మృతదేహం లభ్యం



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 27 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతీ కళాశాలలో హాస్టల్ లో ఉంటూ డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎనగంటి అభిలాష్(20) ఈ నెల 1వ తేదిన హాస్టల్ నుండి బయటకు వెళ్ళి అదృశ్యం అయ్యాడని అభిలాష్ తండ్రి ఎనగంటి శ్రీనివాస్ 3వ తేదిన ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులకు బుదవారం తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ శివారులోని జ్యోతిభాపూలే పాఠశాల సమీపంలోని గవ్వ రవీందర్ రెడ్డి వ్యవసాయ బావిలో మృతదేహం లభ్యమవడంతో బావిలో నుండి శవాన్ని బయటకు తీయగా గుర్తుపట్టరాకుండా ఉన్న మృతదేహంపై ఉన్న బట్టలు, సెల్ ఫోన్ ఆధారంగా అభిలాష్ మృతదేహంగా తండ్రి శ్రీనివాస్, మృతుడి బందువులు గుర్తించడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులచే అక్కడే అభిలాష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.అభిలాష్ మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తిమ్మాపూర్ సిఐ.స్వామి, ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

# నిరుపేదలకు చేయూత ..జేడీ ఫౌండేషన్ ఉపాధి భరోసా...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 27/ అక్షరం న్యూస్ : నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చి వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడగలగే స్థాయిని కల్పించడమే లక్ష్యంగా గత మూడు సంవత్సరాలుగా జేడీ ఫౌండేషన్ భరోసా ఉపాధి భరోసా పేరుతో చేస్తున్న కార్యక్రమాలు ఎంతో గర్వించదగ్గవని తెలిపారు భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఖంభంపాటి సురేష్ కుమార్. ఈ మేరకు పాత మార్కెట్ నందు రోజువారి కూలీలు పనిచేసే చిన్నం శైలజ మరియు మహేష్ అనే దంపతులకు చాలీచాలని జీవితాలు గడుపుతుండగా వారిచే సొంతంగా వ్యాపారం చేయించాలనే సహృదయంతో జేడీ ఫౌండేషన్ ఆర్థిక సాయం తో చిరు వ్యాపారం( హోటల్ని) ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్ ఈ నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిగా ఉపాధి భరోసా పేరుతో జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారాలు ప్రారంభించింది భద్రాచలంలో నేనని, ఇప్పుడు ఈ కార్యక్రమం అనేక స్వచ్ఛంద సంస్థలు అనేక ప్రాంతాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో చేస్తూన్నాయని ఇటువంటి జెడి ఫౌండేషన్ లో తాను కూడా భాగస్వామి గా ఉన్నందుకు గర్విస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళి మోహన్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పథకాలకు బై బై.. కష్టపడి పని చేసే వారికి జై జై అనే నినాదంతో భద్రాచలంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని , ఈ కార్యక్రమానికి ఈ ప్రాజెక్టుకి సహకరించిన జేడీ లక్ష్మీనారాయణ కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీమతి హన్సి పవన్ కుమార్,శ్రీమతి వినీల దేవి కదాలి నాగరాజు,శ్రీ కొంజెర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మూడు వేల రూపాయలు అందచేసిన చేయూత వెల్ఫేర్ సభ్యులు

**దహన సంస్కారాలకు సహాయం చేసిన చేయూత వెల్ఫేర్ సభ్యులు**



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపల్ పరిధిలోని సీఎస్ఐ%×% చర్చి దగ్గర కొత్తూరి హనుమమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజు ఉదయం మరణించారు.వారి ఆర్థిక పరిస్థితి బాగులేదని తెలుసుకున్న చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చేయూత వెల్ఫేర్ తరపున వహనుమమ్మ దహన సంస్కారాల నిమిత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు.ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, దుడం ఈశ్వర్, గంగు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ అమలు చేయాలి..జిల్లా కలెక్టర్ గౌతమ్**





ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రణాళికాబద్ధ కార్యాచరణ అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలు సందర్శించారు. పాఠశాలల్లో ఏర్పాటుచేయనున్న పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తనిఖీ పిమ్మట, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నమోదు తక్కువగా ఉండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, ఈ దిశగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్సూర్ తాండ లోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటించి వారిని ఉత్తేజ పరిచారు. మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, అధికారులు తదితరులు ఉన్నారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు చేపట్టాలి...

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



ఖమ్మం /తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించ డానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. చెక్ పోస్టుల్లో అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. జప్తు సందర్భంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు,జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజా రామన్న

- రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క
- ఘనంగా కుంజ రామన్న 19వ వర్ధంతి వేడుకలు
- స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యుల తో ఘన నివాళులు
- కుంజ రామన్న మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటు



మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మార్చ్ 27/ అక్షరం న్యూస్:-

ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజా రామన్న అని

బుధువారం కొత్త గూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామములో కామ్రేడ్ ఆదివాసి లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకులు కుంజ రామన్న 19వ వర్థంతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల తో ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... కుంజ రామన్న మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని జల్ జంగిల్ జమీన్ అనే నినాదాన్ని బుజాన వేసుకొని ఇతర ప్రాంతాల వారితో సమానంగా ఆదివాసి సమాజం అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన అవసరం అని భావించి ఉద్యమాలు తప్పనిసరి అని త్రికరణశుద్ధి తో 35 యేళ్ళ పాటు ఉద్యమ జీవితం లో ప్రజాస్వామ్య, సామాజిక మార్పు కోసం అనేక సంఘాలను బలోపేతం చేస్తూ వెనుకబడిన కులలాను చైతన్య వంతులను చేస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ



అడవి తల్లి ఒడిలో కన్నుమూయడం జరిగిందని

ఆదివాసి హక్కుల కోసం ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేయడం జరిగిందని ఆయన మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చల్ల నారాయణ రెడ్డి,జడ్పీటీసీలు పులసం పుష్పలత, శ్రీనివాస్, ఈసం రామ సురేష్, ఎంపీపీ విజయ రూపుసింగ్,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసి ఉద్యమ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు కళాకారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపిదే విజయం.. తాండ్ర వినోద్ కుమార్





ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 27/ అక్షరం :/

బుధవారం ఖమ్మం జిల్లాలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితునై తనతోపాటు అనేకమంది పార్టీలో చేరారని చెప్పారు. సామాజిక కార్యకర్తగా ఉన్న తాను బిజెపిలో చేరగానే పార్టీ తనకు ఖమ్మంలో పోటీ చేసే అవకాశం ఇచ్చిందనిఅన్నారు. తాను ఒక సైనికుడిలా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. స్పష్టమైన విజన్ ఉంది. తాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల వాసిని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమస్యలు అందుకు పరిష్కార మార్గాలు తన వద్ద ఉన్నాయని స్పష్టమైన విజయంతోనే పార్టీలో చేరి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. మట్టి వాసన తెలిసిన వాడిగా ఇక్కడ ప్రజా సమస్యలు తెలిసిన వాడిగా పోటీలో దిగాను అన్నారు. ఇప్పటికే ఒక డ్రాఫ్ తయారుచేసి అందుకని అనుగుణంగా కార్యచరణను ప్రారంభించానని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక నిధులు ఇచ్చిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని ఆరోపించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అభివృద్ధి పనుల్లో ఇంకా వేగం పెంచుతామన్నారు. సేంద్రీయ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కొత్తగూడెం లో ఎయిర్ పోర్ట్ మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుతోపాటు. ఓపెన్ కాస్ట్ లో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకొని న్యాయం చేస్తామన్నారు.

### టికెట్ ఎవరికి వచ్చినా అందరిదే.

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి నుంచి అనేకమంది ఆశించారని కానీ టికెట్ ఎవరికి దక్కిన కలిసికట్టుగా ఉంటామని చెప్పారు పార్టీ అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా పని చేస్తామని వెల్లడించారు. టికెట్ ఆశించడం వేరు అభ్యర్థి కన్ఫర్మ్ అయ్యాక కుటుంబ సభ్యుల మెలగడం వేరని తెలిపారు. జిల్లాలో పార్టీలో ఎలాంటి అభిప్రా బేధాలు లేవని అందరం సమిష్టిగా బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడే వారే ఉన్నారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ప్రజలు చాలా తెలివైనవారని ఇక్కడ కమ్యూనిస్టులను టిడిపి కాంగ్రెస్ బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపి అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు .

ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొందరు బిజెపిలో చేరగా వినోదరావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు నగర అధ్యక్షులు కుమలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు కొరత లేకుండా కృషి ఎంపీ ఓ భాస్కర్



ఓదెల/ పెద్దపల్లి మార్చి 27

(అక్షరం న్యూస్) ఎండలు తీవ్రత వల్ల మానేరు నది పూర్తిగా ఎండిపోయి ఎడారిగా మారడం తోటి గుంపుల గ్రామంలో త్రాగునీటి కొరత ఏర్పడడంతో బుధవారం స్థానిక ఎంపీ ఓ. భాస్కర్ గ్రామాన్ని సందర్శించి మానేరు నదిలో ఉన్న మంచినీటి బావిని పరిశీలించారు అనంతరం ఎంపీ ఓ భాస్కర్ మాట్లాడుతూ మానేరు నదిలో ఉన్న త్రాగునీరు బావి ఇసుకతో నిండిపోవడం వల్ల నీటి కొరత ఏర్పడిందని బావి లోని ఇసుక పూటిక తీయడం కోసం గ్రామపంచాయతీలో తగినన్ని నిధులు లేవని ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగినన్ని నిధులు సమకూర్చే విధంగా కృషి చేసి గ్రామ ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవ్య తాళ్లపల్లి మరియు గ్రామ ప్రజలు మహేందర్ వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవపేతంగా కుర్నవల్లిలో ఆంజనేయ స్వామి, బొడ్రాళ్ళ ప్రతిష్టా మహోత్సవాలు..





- ప్రత్యేక పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..

ఖమ్మం/తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీశ్రీశ్రీ వేంకటచలపతి స్వామి వారి దేవాలయంలోఆంజనేయస్వామి ప్రతిష్ట, శ్రీ అభయాంజనేయ స్వామి, విగ్నేశ్వర స్వామివార్ల నాభిశిలలు (బొడ్రాళ్ల) ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం వైభవ పేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో పూజారుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 9 గంటల 45 నిమిషాలకు వేలాదిమంది భక్తుల నడుమ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవం వైభవంగా కన్నుల పండువగా జరిగింది. గ్రామంలో ఆడపడుచులు అందరూ పాల్గొని సంతోషంగా గడిపారు. దీంతో గ్రామంలో పండుగా వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పాఠశాలలను సందర్శించి,పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్





ఖమ్మం /తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్లూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ



ఇఇ పుష్పలత, విద్యాశాఖ ఇఇ నాగశేషు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# డాక్టర్ మట్టా దయానంద్ ను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్లు...



ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను నీలాద్రి దేవస్థానం ఆలయ డైరెక్టర్లు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్ సన్మానించారు. బుధవారం తల్లాడ లో కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయనను వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నుండి తీసుకొచ్చిన లడ్డును, ప్రసాదాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాపా సుధాకర్ తదితరులు ఉన్నారు..

# అన్ని ఎన్నికల్లో గెలవడమే మా లక్ష్యం..





- **ఎమ్మెల్యే అనుమతి లేకుండా మంత్రులెవరు పార్టీలో చేర్చుకోరు..**
- **తల్లాడలో కార్యకర్తల సమావేశంలో డాక్టర్ మట్టా దయానంద్..**

ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మేము గెలిచాము కదా అని ఊరుకోమని, ఇకనుంచి జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడమే మా ప్రధమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా తల్లాడలోని ఆర్బి గార్డెన్లో మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా దయానంద్ హాజరై మాట్లాడుతూ కొందరు రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు దగ్గరకు వెళ్లి పార్టీలో చేరుతామని పుకార్లు పుట్టిస్తున్నారని, స్థానికంగా సత్తుపల్లి ఎమ్మెల్యే అనుమతి లేకుండా మంత్రులు ఎవరు పార్టీలో చేర్చుకోరన్నారు. ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా మంత్రులు ఎవరు నిర్ణయం తీసుకోరన్నారు. ఎవరైనా పార్టీలోకి తీసుకోవాలనుకుంటే ఆ మండల, గ్రామ నాయకులు సఖ్యతగా ఉండి మాకు సమాచారం ఇస్తే పార్టీలో తీసుకోవడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడ్డారని, వారి కోసం పనిచేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వంద రోజుల్లోనే సత్తుపల్లి నియోజకవర్గానికి 100 కోట్లు తీసుకొచ్చామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పథకాలు సంపూర్ణంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఏ ఎన్నికల జరిగినా ఈసారి కాంగ్రెస్ పార్టీ దే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సూచించి తల్లాడ మండల సత్తా చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, నీలాద్రి ఆలయ డైరెక్టర్లు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్, వెమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి,

పొట్టేటి జనార్దన్ రెడ్డి, గణేషుల రవి, దిరిశాల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, రాయల రాము, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, జిల్లా గిరిజన నాయకులు ధర్మ సోత్ దశరథ్ నాయక్, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కొత్తకొండలో రంగు మారిన పెట్రోల్..!





**నీళ్లు కలిసాయని వినియోగదారుని ఆరోపణ**

**పెట్రోలు డెన్సిటి ప్రామాణికమని యజమాని సంజాయిషి**

హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 27 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద బుధవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫిల్లింగ్ స్టేషన్ లో మధ్యాహ్నాం ఓ యువకుడు తన స్కూటీలో పెట్రోల్ కొట్టించుకొని కొంత దూరం వెళ్ళగా స్కూటీ సమస్య తలెత్తిందని ఆరోపించాడు. అది పెట్రోల్ వలనే జరిగిందంటూ తిరిగి వచ్చి పెట్రోల్ పంపు లో పనిచేస్తున్న వారిని ప్రశ్నించాడు. పెట్రోల్ నీళ్లు కలవడంతోనే తన బండి ఆగిపోతుందని నిర్వహకుల ఎదుట వాపోయారు. పెట్రోల్ పంపులో పనిచేస్తున్న వ్యక్తి కొంతసేపు పెట్రోల్ పంపు మూసివేసి ఈ విషయం తనకు తెలియదంటూ కావాలంటే తన యజమానితో మాట్లాడమని చెప్పాడు. కాసేపటికి అక్కడకు వచ్చిన నిర్వాహకులు పెట్రోల్ పంపులు ప్రభుత్వ నిబంధనల మేరకే ఇథనాయిల్ కలుస్తుందని దాని కారణంగానే పెట్రోల్ రంగు మారి ఉండవచ్చని తెలిపారు. పెట్రోల్ పంపులో వర్కర్లు సరైన సమాధానం చెప్పకపోవడంతో కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొంత మంది నిర్వాహకుల అనుచరులు పెట్రోల్ కొట్టించుకున్న యువకులతో వాగ్వాదం దిగి వారిని అక్కడ నుంచి పంపించారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి..





**జిల్లా కలెక్టర్ గౌతమ్**

ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్)

గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం

కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మిట్టపల్లి, మల్సూర్ తాండ గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.

ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, తల్లాడ తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 27/అక్షరం న్యూస్:-మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గట్టు నరసయ్య,చెవుగాని వీరస్వామి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందారు.కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బుధవారం నాడు పెనుగొండ గ్రామానికి చేరుకొని మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఎవరు అధైర్య పడద్దని అండగా ఉంటానని మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,ఎంపీటీసీ వెంకన్న,రమేష్,కాశీం, రమేష్,వీరన్న,కైలాసం,నరేష్,అశోక్,దేవేందర్, రాములు,శ్రీను,జగన్, శ్రీశైలం,శ్రీను,గట్టుమల్లయ్య, దర్గయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు....

## లండన్‌లో ఇల్లు కొనేసిన ప్రభాస్

మార్చి 27/అక్షరం న్యూస్:-



ప్రభాస్ లండన్లో ఇల్లు కొన్నాడన్న వార్త ఇప్పుడు అక్కడా ఇక్కడా ప్రచారంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ప్రభాస్ తాజాగా ఆయనకు సంబం ధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. లండన్‌లో విలాస వంతమైన ఇంటిని ఆయన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం అక్కడికి వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని.. రూ.కోటి వరకు అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'సలార్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రభాస్. ఎపిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' కోసం వర్క్ చేస్తున్నారు. భారీ బ్డజెట్‌తో సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది తెరకెక్కుతోంది. దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ పోషిస్తోన్న భైరవ పాత్రను ఉద్దేశించి ఇటీవల నిర్మాత స్వప్నదత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భైరవ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు. మరోవైపు, మారుతితో 'రాజాసాబ్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2' చేస్తున్నారు ప్రభాస్.

## ఫ్యామిలీ స్టార్ ప్రచార ప్రమోషన్లు షురూ



మార్చి 27/అక్షరం న్యూస్:-

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గోన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అదితితో సిద్దార్థ్ రహస్య వివాహం

మార్చి 27/అక్షరం న్యూస్:-

కోలీవుడ్ హీరో సిద్దార్థ్ మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు నటి అదితి రావు హైదరీని సిద్దార్థ్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ పెళ్లి జరుగగా.. ఇరు కుటుంబాలు సహా అత్యంత సన్నిహితులు ఈ వివాహంకు హాజరయినట్లు తెలుస్తుంది. అయితే వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో నటి అదితి రావు హైదరి కూడా ఒకరు అన్న విషయం తెలిసిందే. దీంతో పురోహితులు దగ్గరుండి ఈ పెళ్లి జరిపించినట్లు సమాచారం. అయితే ఈ పెళ్లిపై అటు సిద్దార్థ్ కానీ.. ఇటు అదితి రావు హైదరీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

## శ్రీనువైట్ల, గోపీచంద్ సినిమాకు నిర్మాతల కష్టాలు

మార్చి 27/అక్షరం న్యూస్:-

చాలా కాలం తరువాత దర్శకుడు శ్రీను వైట్ల మళ్ళీ ఒక సినిమా మొదలెట్టారు. ఈసారి గోపీచంద్ తో ప్లాన్ చేశారు, వేణు దోనేపూడి అనే నిర్మాత చిత్రాలయం బ్యానర్ మీద ఈ సినిమాని గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదలెట్టారు. షూటింగ్ కూడా కొంత అయింది. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలెట్టిన కొన్ని రోజులకే నిర్మాత వేణు దోనేపూడి చేతులెత్తేసినట్టు పరిశ్రమలో ఒక టాక్ నడిచింది. అతనికి తెలిసిన ఇంకో నిర్మాత దగ్గర కొంత డబ్బులు తీసుకొని మరికొన్ని రోజులు షూటింగ్ చేసినట్టుగా సమాచారం.అయితే ఆమధ్య 'భీమా' ప్రచారాలకు వచ్చిన గోపీచంద్ ని తను చేస్తున్న శ్రీను వైట్ల సినిమా గురించి, ఆ సినిమా నిర్మాతలు మారుతున్నారా అన్న ప్రశ్న అడిగితే తనకు తెలియదని దాటవేసారు. 'నేను శ్రీను వైట్లతో మాట్లాడి చాలా రోజులు అయింది, ఈ 'భీమా' సినిమా ప్రచారాల్లో వున్నాను' అని తప్పుకున్నారు గోపీచంద్. అయితే అప్పటికే ఆ సినిమా నిర్మాత వేణు దోనేపూడి తన దగ్గర డబ్బులు లేవని, ఈ ప్రాజెక్ట్ కి ఇంక తాను పెట్టలేను అని చెప్పేసారు అని పరిశ్రమలో టాక్ నడిచింది.

## బిజెపి అభ్యర్థులు జాబితా ప్రకటన

### అమరావతి నుంచి నటి నవనీత్ రాణాకు టిక్కెట్

న్యూఢిల్లీ,మార్చి27అక్షరంన్యూస్)

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల 7వ జాబితాను భారతీయ జనతా పార్టీ బుధవారంనాడు విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రస్తుత ఎంపి, నటి, రాజకీయ నాయకురాలు నవనీత్ రాణాకు చోటు దక్కింది. మహారాష్ట్రలోని అమరావతి నుంచి రాణా తిరిగి పోటీ చేయనున్నారు. ఆమె 2019లో ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా అమరావతి నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈసారి ఇదే నియోజకవర్గం నుంచి ఆమె బీజేపీ టిక్కెట్ లభించింది. కాగా, చిత్రదుర్గ్ నుంచి గోవింద్ కర్జోల్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, హర్యానా ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కూడా బీజేపీ విడుదల చేసింది. హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్.. కర్నాల్ నుంచి పోటీ చేయనున్నారు. మనోహర్ లాల్ ఖట్టార్ ఇటీవల రాజీనామా చేయడంతో కర్నాల్ నియోజకవర్గానికి నయబ్ సింగ్‌ను బీజేపీ నిలబెట్టింది. కాగా, చిత్రదుర్గ నుంచి సిట్టింగ్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి స్థానంలో గోవింద్ కర్జోల్‌కు టిక్కెట్ ఇచ్చింది

## రాజేంద్ర నగర్‌లో కొత్త హైకోర్టు

- శంకుస్థాపన చేసిన సుప్రీం సిజె చంద్రచూడ్

హైదరాబాద్,మార్చి27(అక్షరంన్యూస్)

రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సీజేఐతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సీజేఐ అన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సకల హంగులతో 100 ఎకరాల్లో రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం

చేపట్టనున్నారు. హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు జడ్జిలకు నివాసాలను కూడా నిర్మించనున్నారు

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై అమెరికా వ్యాఖ్యలు

- తీవ్రంగా పరిగణించిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి27(అక్షరంన్యూస్)

: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాం శంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా.. తాజాగా అగ్రరాజ్యం అమెరికా (జాం) కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని యూఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బెనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు. దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ పక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు‘ అని అగ్రరాజ్యానికి విదేశాంగశాఖ స్పష్టంగా చెప్పింది. కేజ్రీవాల్ అరెస్టుపై ఈ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై ఢిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. ‘భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

## ఇడి ఉచ్చులో కేరళ సిఎం కుమార్తె వీణా విజయన్

- అక్రమ నగదు చలామణి చట్టం కింద కేసు నమోదు

న్యూఢిల్లీ,మార్చి27(అక్షరంన్యూస్) కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్ తోపాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమ నగదు చలామణి చట్టం కింద కేసు నమోదు చేసింది. ఆమెకు చెందిన ఐటీ సంస్థకు ఓ ప్రైవేటు కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో కేసు నమోదు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. దీని విచారణకు సంబంధించి వీణాతో పాటు మరికొందరికి త్వరలో సమన్లు జారీ చేయనుంది. కొద్ది రోజుల క్రితం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం దాఖలు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని వీణాతోపాటు ఆమె సంస్థ, మరికొందరిపై ఈడీ పీఎంఎల్‌ఏ కేసు నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ అనే సంస్థ వీణాకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి 2018-19 మధ్య అక్రమంగా రూ.1.72 కోట్లు చెల్లింపులు చేసినట్టు ఆదాయపన్ను శాఖ గుర్తించింది. కొచ్చిన్ మినరల్స్‌కు ఎక్సాలాజిక్ ఎలాంటి సర్వీస్‌ను అందించకుండానే ఈ చెల్లింపులు జరిగినట్లు ఐటీ శాఖ పేర్కొంది. దీంతో ఎక్సాలాజిక్‌పై ఎస్ఎఫ్ఐఓ విచారణ జరిపి అక్రమంగా చెల్లింపులు జరిగినట్లు వెల్లడించింది. మరోవైపు ఎస్ఎఫ్ఐఓ విచారణకు వ్యతిరేకంగా ఎక్సాలాజిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది.

## కాకినాడలో పూజారిపై దాడి

- దోషిపై కఠిన చర్యకు సిపిఎం డిమాండ్

విజయవాడ,మార్చి27(అక్షరంన్యూస్) కాకినాడ నగరం దేవాలయం వీధిలో ఉన్న శివాలయంలో పూజారి వెంకట సత్యసాయిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, చెంపపై కొట్టడం, కాలితో తన్నడంలాంటి చర్యలకు పాల్పడిన వైసిపి మాజీ కార్పోరేటర్ సిరియాల చంద్రరావుని తక్షణం అరెస్ట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి బుధవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కమిటీ ఓ ప్రకటనను విడుదల చేసింది. అధికారమదంతో దేవాలయ పూజారులపై దాడులు చేయడం, దుర్భాషలాడేవారిపట్ల ఉదారంగా వ్యవహరించడం తగదని అధికార పార్టీని సిపిఎం రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. దాడికి పాల్పడిన వైసిపి మాజీ కార్పోరేటర్ సిరియాల చంద్రరావుని అరెస్ట్ చేయకుండా దేవాదాయ శాఖ అధికారుల ద్వారా రాజీ నాటకాలు ఆడించి రహస్యంగా క్షమాపణ చెప్పించడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. తాను క్షమాపణ చెప్పలేదని చంద్రరావు బహిరంగంగా ప్రకటించడం, ప్రాణహాని ఉందని పూజారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం చూస్తుంటే నామమాత్రపు 47 ఎ సెక్షన్ కింద కేసు బుక్ చేయడం బాధితులకి విశ్వాసం కలిగించబోదని తెలిపింది. పూజారి కుటుంబానికి రక్షణ కల్పించాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. ఈ ఘటన ఆసరా చేసుకొని కొన్ని స్వార్థపర రాజకీయ శక్తులు మత ఉద్రేకాలు సృష్టించే ప్రయత్నాలను అధికార యంత్రాంగం నిరోధించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరింది.

# నీచ రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు



- కుట్రలు,మోసాలు చేయడంలో 45 ఏళ్ల అనుభవం
- తన చెల్లెళ్లను అడ్డం పెట్టుకుని శవ రాజకీయాలు
- చిన్నాన్న హంతకులు ఎవరో ప్రజలకు బాగా తెలుసు
- నన్ను దెబ్బతీయడానికి కూటమిగా వస్తున్న కుట్రదారులు
- మేనిఫెస్టోనే చెత్తబుట్టలో వేసే వ్యక్తి బాబు
- ఐదేళ్లలో అన్ని వర్గాలను ఆదరించి ముందుకు తీసుకెళ్లా
- దేవుడి దయ..మీ ఆదరాభిమానాలు దండిగా ఉన్నాయి
- ప్రొద్దుటూరు మే సిద్ధం సభలో సిఎం జగన్ విమర్శలు
- లాంఛనంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

కడప,మార్చి27(అక్షరంన్యూస్)

ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుట్రలు,మోసాలు చేయడంలో చంద్రబాబుకి 45 ఏళ్ల అనుభవం ఉందన్నారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు ఆ విషయాన్ని చెప్పుకుంటూ బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయలబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు. ఇంతటి దారుణం చేసి.. నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారు. ఇది కలియుగం కాకపోతే ఇంకేంటి?. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా? అని మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నాని జగన్ ప్రకటించారు. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా.. నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అబద్దాలు చెప్పేవారు, కుట్రలు చేసేవాళ్లు మనకు శత్రువులుగా ఉన్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. వీళ్ల విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి. నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేసే వ్యక్తి చంద్రబాబు అన్నారు. శవరాజకీయాలు, కుట్రలు ఆయనకు అలవాటు కుట్రలు చాలవన్నట్లు.. నా చెల్లెలిద్దరిని తీసుకొచ్చుకున్నారని ఆరోపించారు.ఆ దేవుడు, ఆ ప్రజల్నే నమ్ముకున్నా.. ధర్మం, న్యాయాన్ని నమ్ముకున్నానని జగన్ అన్నారు. పేదల ఇంటింటి అభివృద్ధికి అడ్డుపడుతున్నా ఈ దుష్ట చతుష్టయాన్ని చిత్తుగా ఓడించేందుకు పాంచజన్యం పూరించేందుకు శ్రీకృష్ణుడిలా మీరంతా సిద్ధమేనా అని జగన్ ప్రశ్నించారు. మే 13న ఫ్యాన్ మీద రెండు ఓట్లు వేసి మరో వంద మందికి చెప్పి ఓట్లు వేయించి మనందరి పార్టీని గెలిపించేందుకు, అభివృద్ధి నిరోధకులను పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా అని ప్రజల్ని అడిగారు. వైఎస్సార్ జిల్లా నేలమీద... ఈ పొద్దుటూరు గడ్డమీద...నన్ను మీ బిడ్డగా భావించి నిరంతరం కాపాడుకుని ఎవరు ఎన్ని

కష్టాలు పెట్టినా.. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఎన్ని సమస్యలు సృష్టించినా నన్ను కాపాడుకున్న మీకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. ఈ రోజు నా ముందు కనిపిస్తున్న స్థాయిలో ఈ జిల్లాలో ఎప్పుడూ సమావేశం జరిగి ఉండదు. ఓ మహా సముద్రం కనిపిస్తోంది. మంచికి మద్దతు పలికే ఇంతటి మహా ప్రజా సైన్యం మధ్య మన ప్రజా జైత్రయాత్రకు ముందు వరసలో మన వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా తలెత్తుకుని ఎగురుతోంది ఇక్కడేనని తెలిపారు. అధికారాన్ని పేదల భవిష్యత్తు కోసం రైతులు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, భావితరాలు, మన గ్రామాలు, ఇంటింటి అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక బాధ్యతగా ఈ 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం. ఎప్పుడూ జరగని విధంగా.. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయలు లంచాలు, వివక్ష అనేవి లేకుండా నేరుగా ప్రజల చేతుల్లో ఉంచి ప్రజా ప్రభుత్వ అజెండా.. ఇక్కడ కనిపిస్తున్న మన జెండా అని స్పష్టం చేశారు. డ్రగ్స్ కేసుపైనా సీఎం జగన్ స్పందించారు. చంద్రబాబు వదినగారి చుట్టం తన కంపెనీకి డ్రై ఈస్ట్ పేరుతో డ్రగ్స్ దిగుమతిచేస్తావుంటే సీబీఐ వాళ్లు రెయిడ్ చేశారు. ఈ రెయిడ్ జరిగిందని తెలిసిన వెంటనే.. యెల్లో బ్రదర్స్ ఉలిక్కి పడ్డారు. దొరికితే తమ బ్రదర్ కాదని.. మన బ్రదర్ అని మన మీద నెట్టేసే యత్నం చేశారని ఆరోపించారు. ఈ జెండా తలెత్తుకుని ఎగురుతోంది అని.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, చూసినా కోట్ల గుండెలు, మన పార్టీకి, ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 2024 ఎన్నికల సమరానికి సిద్ధం అంటున్నాయి! కాబట్టే ఈ జెండా మరే ఇతర జెండాతోనూ జతకట్టడం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బస్సుయాత్రకు జననీరాజనం



- భారీగా తరలివచ్చిన ప్రజలు
- అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం
- ప్రొద్దుటూరు సభలో మర్మోగిన నినాదాలు

కడప,మార్చి27(అక్షరంన్యూస్)

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో నిర్వహించిన బస్సు యాత్రకు ప్రజలు నిరాజనం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం ఇడుపులపాయి నుండి ప్రారంభమైంది. కడప జిల్లా వేంప్లలె మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ నుంచి మధ్యాహ్నం 1.40 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. అంతకముందు సిఎం జగన్ తన తండ్రి వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతి రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. విజయమ్మ ప్రత్యేక ప్రార్థన చేసి కుమారుడైన సిఎం జగన్ రెడ్డికి ఆశీస్సులు అందించారు. అనంతరం జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దీంతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మేమంతా సిద్ధం పేరుతో ఇడుపులపాయ నుండి మారుతి నగర్, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లె మీదుగా వేంపల్లెకు 2.30 నిమిషాలకు చేరుకున్నారు. జగన్ రెడ్డి బస్సు యాత్ర చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపుల ప్రజలు బారులు తీసి జై జగన్ అంటూ జనం నీరాజనం పలికారు. సిఎం బస్సులో నుండే అభివాదం చేశారు. దీంతో ఎంతో ఆశగా ఉన్న ప్రజలకు నిరాశే ఎదురైంది. వేంపల్లెలోని రాయచోటి రోడ్డులో ఒక్క సారిగా కార్యకర్తలు జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి బస్సు ఎదురుగా వెళ్లడంతో సిఎం జగన్ బస్సును ఆపి గేటు వద్దకు వచ్చి సతీష్ రెడ్డి

కుమారులైన రోషన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డిలను బస్సులోకి లాక్కొన్ని కార్యకర్తలకు అభివాదం చేసి లోపలి వెళ్లారు. వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలి కొద్ది దూరం వరకు బస్సుపైకి ఎక్కి సిఎం జగన్ అభివాదం చేశారు. హనుమాన్ జంక్షన్ వద్ద వేముల మండలంకు చెందిన వేల్పుల రాము సిఎం జగన్ కు గజమాలతో సత్కరించడంతో అక్కడ కూడ సిఎం బస్సు పైకి వచ్చి అభివాదం చేశారు. సిఎం జగన్ వెంట బస్సులో ఎంపి అవినాష్ రెడ్డి, వైకాపా నేత సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలోకి దిగిన వైఎస్సార్‌సీపీ ..మేమంతా సిద్ధం పేరుతో.. సీఎం జగన్ బస్సు యాత్ర, బహిరంగ సభలకు శ్రీకారం చుట్టారు. కడప పార్లమెంట్ స్థానం పరిధిలో.. ప్రొద్దుటూరులో వైఎస్సార్‌సీపీ తొలి 'మేమంతా సిద్ధం' సభ నిర్వహించారు. సొంత జిల్లాలో సీఎం జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. తొలిరోజు బస్సు యాత్ర ముగించుకుని సభలో పాల్గొన్న సీఎం జగన్. ఈ క్రమంలో సముద్రంలా తరలివచ్చిన జనంతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం జనసంద్రమైంది. జయహో జగన్ నినాదాలతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం మార్మోగింది. సుపరిపాలనతో చేసిన మంచిని ప్రజలకు వివరించి.. ప్రత్యర్థుల మోసాలను ఎండగట్టారు. కూటమి వద్దు.. జగనన్న వన్స్‌మోర్ అని కడప వాసులు నినదించారు. జగనన్నను మళ్ల గెలిపించుకునేందుకు కడప జిల్లాలోని నియోజకవర్గాలన్నీ సిద్ధమంటూ గళం వినిపించారు.

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ పిజి కళాశాల వీడ్కోలు మహోత్సవం



**పెద్దపల్లి టౌన్ మార్చి 27అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం బంధంపల్లి లోని స్వరూప గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని మన విద్యాసంస్థకు తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు అనంతరం ఇటీవల మరెడుగొండ గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో పాల్గొన్న 50 మంది వాలంటీర్లకు శాతవాహన యూనివర్సిటీ నిర్వహించిన వికల్ప ప్రేరణ మరియు ఆరోహణ -2024 కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 53 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అందరినీ ఉత్తేజితులను చేశాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్ అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**పెద్దపల్లి రూరల్ మార్చి 27 అక్షరం న్యూస్:** ఉపాధ్యాయుల శ్రేయస్సు, విద్యా, సామాజికపరమైన అంశాలపై నిరంతరం కృషి చేయుట, ఉపాధ్యాయులలో ఐక్యతను పెంపొందించుటలో భాగంగా పెద్దపల్లి రెసిడెన్స్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పడిందని పలువురు ఉపాధ్యాయ నాయకులు అన్నారు. బుధవారం పెద్దపల్లిరెసిడెన్స్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి, జిల్లా సీనియర్ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. అహ్యక్షుడిగా సాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కేతిపెల్లి మహేందర్ రెడ్డి, టి.రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా వేగోళం సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా కర్రె ప్రవీణ్, మీడియా కన్వీనరుగా ఎలుగం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా కేతిపెల్లి కిషన్ రెడ్డి, కర్రె రాజు, సంది సంపత్ రెడ్డి, మునగంటి ఫణిందర్, మెతుకు తిరుపతి, ముఖ్య సలహాదారుగా చాట్ల ఆగయ్య ఎన్నికయ్యారు.

## నేతకాని సామాజిక వర్గానికి కాంగ్రెస్ నేత క్షమాపణలు చెప్పాలి




**పెద్దపల్లి టౌన్ మార్చి 27 అక్షరం న్యూస్:** నేతకాని సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమ్మరస్వామి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం జరిగిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ నేతకాని జాతికి నీతి జాతి లేదంటూ తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తమ జాతి సామాజిక ఉద్యమాలలో పోరాటాలలో ఉందని నేతకానికి స్వతహాగా సంస్కృతి సంప్రదాయం ఉందని అది తెలియని కుమారస్వామి పిచ్చిపిచ్చిగా మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఒక్క ఓటు కూడా వేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు వంశీని ఘోరంగా ఓడిస్తామని స్పష్టం చేశారు వివేక్ వెంకటస్వామి రాసిచ్చిన స్క్రిప్టునే కుమారస్వామి చదివి వినిపించాడని ఆరోపించారు వివేక్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా నేతకాని ఓట్లు దండుకొని రాజకీయ దోపిడీ చేశారని అన్నారు ఈ ప్రాంతంలో నేతకాని సామాజిక వర్గం అధికంగా ఉన్నారని వారికి సముచిత స్థానం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందించిన గోమాస శ్రీనివాస్ కి టికెట్ ఇవ్వకుండా పారాషూట్ గా వచ్చినటువంటి వివేక్ వెంకట్ స్వామి కి చెన్నూరు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి ఇప్పుడు అతని కుమారుడు గడ్డం వంశీకృష్ణ కి ఎంపీగా టికెట్ ఇవ్వడం సిగ్గుచేటని రాజ్ కుమార్ విమర్శించారు ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు పైడి సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి మంచినీళ్ల లింగయ్య ముడి మడుగుల రాజేశం మంచినీళ్ల బాబునాథ్ మంచినీళ్ల తిరుపతి జాడి పోచయ్య తాటుకూరి మధుకర్ జాడి ప్రవళిక మంచినీళ్ళ అనిల్ మంచినీళ్ల శివలింగయ్య మంచినీళ్ల లక్ష్మయ్య మంచినీళ్ల రాజయ్య మంచినీళ్ల తిరుపతి చంద్రశేఖర్ మద్రాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి"

**- నిరుద్యోగులపై ఆర్థిక భారం మోపడం సరికాదు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి : ఫహీమ్ దాదా**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.27/ అక్షరం న్యూస్:** టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా అన్నారు . గతంలో ఒక పేపర్ రాస్తే 200 ,రెండు పేపర్లు రాస్తే 300 రూపాయలు ఫీజు ఉండేదని ,కానీ ఇప్పుడు ఒక పేపర్ రాస్తే 1000 రూపాయలు, రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయలు ఫీజు పెట్టడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారని, కానీ ఎన్నికల హామీలను విరుద్ధంగా అధిక ఫీజులు పెట్టారని ఆయన విమర్శించారు . లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారని ,ఇప్పటికే టిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగలు ఆర్థిక భారంతో ఉన్నారని, నేటి నుండి టెట్ పరీక్షలు ఫీజు దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజుల తీసుకోవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్లు సంఖ్య కూడా పెంచాలని, దీనివల్ల నిరుద్యోగులపై ప్రయాణ భారం తగ్గుతుందని ,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని, ప్రభుత్వం అధికారులు పెంచిన టెట్ పరీక్షలు ఫీజు తగ్గించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# 72 సింగరేణి క్వార్టర్ల కూల్చి వేసే ప్రయత్నంపై భగ్గుమన్న బాధితులు






**- అనధికార దౌర్జన్యంపై సింగరేణి జిఎంపై విరుచుకుపడుతున్న కార్మిక సంఘాలు.**
**- రోడ్ల వెడల్పు పై రెండువైపులా తొలగించాలి.**
**- ఒకవైపే ఎందుకు..**
**- ఎమ్మెల్యే వ్యవహారంపై బాధితుల నిరసన.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 27/అక్షరం న్యూస్:** రోడ్ల వెడల్పు పేరుతో సింగరేణి కార్మికుల క్వార్టర్లు 72 కూల్చివేసేందుకు ఆర్ జీవన్ జీఎం,ఎమ్మెల్యే అనధికార దౌర్జన్యంతో రోడ్ల విస్తరణ అభివృద్ధి పేరు చెప్పి ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నారని హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ ఐఎఫ్టియు నాయకులు ఐ కృష్ణ ఈ నరేష్ బాధితులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కలిసి మూడు నెలలు కాలేదు అప్పుడే అనాలోచిత నిరంకుశ ధోరణి తో రోడ్ల వెడల్పుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పట్టణాన్ని సుందరీకరించడానికి లేనిపోని అల్లర్లు సృష్టిస్తున్నారని అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ చేపట్టిన గోదావరిఖని పట్టణ సుందరీకరణ రోడ్ల వెడల్పు అందరూ స్వాగతిస్తున్నారని కానీ 50 ఏళ్లుగా డిపెండెంట్ సింగరేణి కార్మికుల కుటుంబాలు 72 క్వార్టర్లలో నివాసం ఏర్పరచుకని జీవనం సాగిస్తున్నారని వాటి పక్కన ఉన్న షెడ్లను కిరాయికి ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నారని నెపంతో శివాజీ నగర్ చౌరస్తాలోని క్వార్టర్లను కూల్చివేసేందుకు ఏకవాక్యం నోటీసులు అందించడం జీఎం కు అధికారం ఎక్కడిదని ప్రశ్నించారు.

ఓటర్ల పక్కన షెడ్లను కిరాయిస్తున్నారని కారణంతో కార్పొరేట్ సంస్థలు కబ్జా చేసే ఆలోచనతో ఎమ్మెల్యే వ్యవహారం ఉందని దీనిలో భాగంగానే ఓల్డ్ అశోక్ థియేటర్ కూల్చివేశారని ఈ వ్యవహారం హైకోర్టులో ఉండగా ఎలాంటి నోటీసులు లేకుండా ఏకపక్షంగా కూల్చివేసారని అన్నారు దీనిని అదునుగా భావించి సింగరేణి క్వార్టర్లను కూడా కూల్చే ప్రయత్నం జరుగుతుందన్నారు జనావాసాల మీద పడి క్వార్టర్లను కూల్చివేసే కుట్ర దారుణమని వారు విమర్శించారు జీఎం తన అత్తింటి వారికి వాటర్ లను కూల్చివేసి ఆ స్థలాలను కబ్జా చేసేందుకు పెద్ద కుట్రకు తెర లేపారని అన్నారు.

ఆ క్వార్టర్లలో దళితులు బలహీన బడుగు వర్గాల వారు జీవిస్తున్నారని వీనల్ రెడ్డి పేరుట ఇప్పటికీ కోట్ల రూపాయలు యాజమాన్యం వసూలు చేసిందని సింగరేణి సంస్థలు ఉత్పత్తి ఉత్పాదకలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంస్థకు పని చేసిన వారి డిపెండెంట్ ల క్వార్టర్లను కూల్చివేసే చిచ్చు పెడితే దశల వారి ఆందోళనలు తప్పవని హెచ్చరించారు వీలైతే రామగుండం కార్పొరేషన్ ఎదురుగా ఉన్న భవనాలను కూల్చివేయాలని గాంధీ మార్కెట్ కూల్చివేయాలని పోచం మైదానాన్ని,ఆక్రమించి అత్యంత ఖరీదైన భగవంతుడు నిర్మించిన వాటిని కూల్చివేయాలని జిఎం ఆఫీస్ నుండి మొదలుకొని శివాజీ నగర్ వరకు రోడ్డు ఇరువైపులా రోడ్ల వెడల్పు కోసం అన్నిటిని కూల్చివేయాలని అది చేతకాని జిఎం ఎమ్మెల్యే రామగుండం నగరపాలక అధికార యంత్రాంగం సింగరేణి పాటల మీద పడడం బలహీనులను బలహీనపరచడమేనా అని ప్రశ్నించారు.

పలుకుబడి ఉన్న వారిని వదిలేయడం ఇదేనా వారి నైజం అని ప్రశ్నించారు రామగుండం ఏరియా ఒకటి జిఎం ఇప్పటికైనా యూనియన్ నాయకులను 72 క్వార్టర్ల బాధితులను పిలిపించి చర్చలు జరిపి శాంతియుతం గా పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళనలను తప్పవని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు టి రాజారెడ్డి ఐఎఫ్టియు నాయకులు ఐ కృష్ణ నరేష్ 72 క్వార్టర్ల బాధితులు నంబయ్య రమేష్ మాజీ కౌన్సిలర్ తోట అనసూయ 200 మంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్ణయం - ఓ చారిత్రాత్మక తప్పిదం



**- గడ్డం వంశీ కు ఏం.పి.సీటు కేటాయించడం పై సర్వత్రా నిరసనలు.**
**- బాహాటంగా ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మార్చి 27,అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గం ఎం.పి.సీటు విషయంలో చారిత్రాత్మక తప్పిదం చేసిందని అనుకోవచ్చు. ఎన్నో ఏళ్లుగా పార్టీ విధేయులుగా, పార్టీ అధికారంలో లేకున్నా పార్టీని అంటి పెట్టుకొని, పార్టీని బలోపేతం చేయడానికి అంకిత భావంతో పనిచేసిన నిఖార్సైన కార్యకర్తలను విస్మరించడం ఏమాత్రం సమంజసం కాదనే చర్చ జోరందుకుంది.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వూట్ల వరప్రసాద్, కరడు గట్టిన కాంగ్రెస్ కార్యకర్త, విద్యావంతుడు,మృదుభాషి నియోజకవర్గం లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువకుడు.ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా, పార్టీ కోసం పనిచేసి మెప్పించాడు.తన నేర్పరి తనం తో రాహూల్ గాంధీ వరకు చేరుకున్నారు.ఎన్నో రాష్ట్రాలకు ఇన్చార్జిగా, కూడ పని చేశారు. నియోజకవర్గంలో తనకంటూ ఒక గుర్తింపు సాధించుకొని ప్రజాదరణ పొందిన వూట్ల వర ప్రసాద్ కు ఈ సారి ఎం.పి. టికెట్ ఖాయమని అందరూ భావించారు. వరప్రసాద్ కు టికెట్ కేటాయిస్తే గెలుపు పక్కా అనే దీమ ప్రజల్లో వచ్చింది. ముఖ్యంగా యువత ఎంతో ఉత్సాహంగా ప్రచార సన్నాహాలు చేసుకున్నారు. కానీ అనూహ్య రీతిలో కాంగ్రెస్ టికెట్ గడ్డం వంశీ కు కేటాయించడం తో కాంగ్రెస్ శ్రేణులు అవాక్కయ్యారు.కష్టకాలంలో పార్టీ జెండాలు మోసిన వారిని గుర్తించాలే గాని,అర్ధాంతరంగా కొత్త వ్యక్తి కు టికెట్ కేటాయించడం ఎంటనే ప్రశ్న నియోజక వర్గంలో బాహాటంగా వినిపిస్తుంది. ఇక గడ్డం వంశీ గురించి చెప్పాలంటే, పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఎం.పి.గా గెలిచి కేంద్ర మంత్రి గా సేవలందించిన స్వర్గీయ వెంకట స్వామీ,మనుమడు. కేవలం స్వర్గీయ వెంకట స్వామి వారసత్వ పేరు తప్ప వ్యక్తి గతంగా అంతగా ప్రజాధారణ లేదు.

ప్రజలతో మమేకమై పోరాటాలు చేసిన దాఖలాలు లేవు.పార్టీ కోసం పని చేసిన దాఖలాలు కూడా లేవు.ఇంకా నిఖార్సుగా చెప్పాలంటే కనీసం నియోజకవర్గ ప్రజల్లో గుర్తింపు కూడ లేదు. ఇక స్వర్గీయ వెంకట స్వామి గురించి చెప్పాలంటే, ఈ నియోజకవర్గంలో వెంకట స్వామీ కు మంచి పట్టు ఉండేది. ఒకప్పుడు ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా వెలిగింది. స్వర్గీయ వెంకట స్వామి మరణానంతరం రాజకీయ వారసత్వాన్ని కుమారులు, గడ్డం వినోద్, గడ్డం వివేక్, అంతగా ప్రభావితం చేయలేక పోయారు. పైగా దశాబ్దాలుగా వెన్నంటి నిలిచిన పార్టీను వదిలి ఇతర పార్టీల్లోకి వెళ్ళి అక్కడ కూడ రాణించలేకపోయారు. గత ఎన్నికల్లో ముఖ్య మంత్రి చొరవ తో మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరడం తో పార్టీ వెంకట స్వామి ఇద్దరు కుమారులకు టికెట్ ఇచ్చింది. దీంతో వీరు కాంగ్రెస్ హవా లో గెలిచారు. ప్రస్తుతం గడ్డం వివేక్, చెన్నూరు నుంచి,గడ్డం వినోద్, బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేలు గా కొనసాగుతున్నారు. ఒక కుటుంబం లో ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేలుగా కొనసాగుతుండగా అదే కుటుంబం నుంచి మరో వ్యక్తికి కూడా ఎం.పి టికెట్ కేటాయించడం సరైన పద్ధతి కాదంటూ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజు ఏకంగా పాత్రికేయ సమావేశం నిర్వహించి ఊట్ల వర ప్రసాద్ తన ఆవేదన చెప్పుకున్నారు.దశాబ్దాలుగా తాము పార్టీ జెండాలు మోస్తూ పార్టీ కోసం పని చేస్తున్నా తమను గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు.పార్టీ అంతర్గత విషయాలు ఎలా ఉన్నా, పార్టీ ను అంటిపెట్టుకుని కష్ట పడే కార్య కర్తలను గుర్తించడం,వారికి న్యాయం చేయడం సీనియర్ నాయకుల కర్తవ్యం. ఉనికి కూడ లేని అనామకులకు టికెట్ కేటాయించే సంస్కృతి తో పార్టీ చాలా నష్ట పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పార్టీ టికెట్ కేటాయించే ముందు, పార్టీ కోసం చేసిన నిస్వార్థ సేవ ను, పార్టీ బలోపేతానికి చేసిన కృషి ను పరిగణలోకి తీసుకోవాలి.అప్పుడే కార్యకర్తలు అంకిత భావం తో పార్టీ ను ఆంటీ పెట్టుకుని ఉంట్టారు. ఏది ఏమైనా పెద్ద పల్లి నియోజకవర్గ ఏం.పి టికెట్ విషయంలో పార్టీ కేడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కొట్టొచ్చినట్లు గా కనబడుతుంది. నియోజకవర్గం లో ఏం.పి. టికెట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఊట్ల వర ప్రసాద్ కు కేటాయించాలనే కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్ కు జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు, ఆపై అధిష్ఠానం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఘనంగా సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



**-పెద్దపల్లి చిరంజీవి యువత రక్తదాన శిభిరం**

**పెద్దపల్లి ప్రతినిధి,మార్చి27: అక్షరం న్యూస్:** సినీ నటుడు కొనిదెల రామ్ చరణ్ జన్మదిన వేడుకలను చిరంజీవి యువత రాష్ట్ర అద్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి చిరంజీవి యువత ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సంగీత థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకకు ముఖ్య అతిదులుగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు,జిల్లా రక్తనేత్రదాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లు హాజరై రామ్ చరణ్ జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో చిరంజీవి యువత ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి అభిమానులతో కలిసి వారు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు,రాజ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తన నటనా విశ్వరూపంతో తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు రామ్ చరణ్ అని కొనియాడారు.దేశ చరిత్రలో ఏ అగ్రహీరోలకు దక్కని గౌరవాన్ని రామ్ చరణ్ పొందారని అందుకు నిదర్శనం గ్లోబల్ స్టార్ అవార్డు తోపాటు ఆస్కార్ వేధికపై తన ప్రతిభను చాటిన నటుడుగా రామ్ చరణ్ నిలిచారని అన్నారు.వీదేశి ప్రజల మన్నలు పోదిన ఏకైక నటుడు రామ్ చరణ్ అని పేర్కొన్నారు.రాబోయే వారి చిత్రాలు అఖండ విజయం పొందాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి జిల్లా మేగా అభిమానుల పక్షాణ రామ్ చరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి రాజయ్య,కొడపత్రి శ్రావణ్,గంగుల రాజు,పెర్క నీరజ్,అర్కుటి సతీష్,పొలవేని శ్రీశైలం,పాంపాటి శ్రీకాంత్,మల్లోజుల సంతోష్ తోపాటు చిరంజీవి యువత సభ్యులు,తదితరులు పాల్గోన్నారు.

# మీడియా స్వేచ్ఛకు భంగం కల్గిస్తే తీవ్ర పరిణామాలు



**- టీయుడబ్ల్యూజే (ఐజేయూ) హెచ్చరిక**
**- ఐటీడీఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవోలకు వినతిపత్రాలు**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 27/ అక్షరం న్యూస్ :** మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని టీయుడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి. రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరిలు హెచ్చరించారు. ఇటీవల ఇసుక రీచ్లో అక్రమాలపై కవరేజీకి వెళ్లిన మీడియాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, చర్లలో అధికారులు తప్పుడు ఫిర్యాదులు చేసి, ఇసుక రీచ్లోకి మీడియా రావొద్దంటూ అల్టిమేటం జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భద్రాచలంలో బుధవారం ఐటీడీఏ పీవో ప్రతీక్జైన్, ఏఎస్పీ ఆఫీసులో, ఆర్డీవో దామోదర్కు మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గించే వారిపై చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలంటూ వినతిపత్రాలు సమర్పించిన అనంతరం వారు మాట్లాడారు. రైజింగ్ కాంట్రాక్టర్లు కొందరు అమాయక ఆదివాసీల సొసైటీ సభ్యులను రెచ్చగొట్టి మీడియాపై దాడులకు పురిగొల్పడం దారు ణం అన్నారు. తమ అక్రమాలను వెలుగులోకి తెస్తున్నందుకే అక్కసుతో ఇలాంటి బరితెగింపు కార్యక్రమాలకు ఒడిగడుతున్నట్లుగా వారు అభిప్రా యపడ్డారు. ఇసుక, గ్రావెల్, కంకరలను అడ్డగోలుగా పీసా, వాల్టా చట్టా లను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్లు మీడియాపై అవాకులు, చవాకులు పేలడం తగదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమార్కులకు కొమ్ముకాస్తూ మీడియాను బెదిరిస్తున్న ఆఫీసర్ల పైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యూనియన్ సీనియర్ సభ్యులు పిల్లి రాజు, సత్యానంద్, ఎర్రంశెట్టి కృష్ణ, రాజాకిరణ్, నాయుడు, సతీష్, దుర్గారెడ్డి, తమ్మళ్ల రాజేష్, బాలాకిరణ్, వాసు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 27 (అక్షరం న్యూస్):** పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడి సోదరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ కు చెందిన బోనగిరి తిరుపతి సోదరి పద్మ క్యాన్సర్ తో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న తిరుపతి పదో తరగతి స్నేహితులు వారి వంతు సహాయంగా రూ.11400 బుధవారం నాడు అందజేశారు. మిత్రులు బొల్లి సుమన్, బెల్లంపల్లి భాస్కర్, బొల్లంపల్లి సుకుమార్, గుల్ల చక్రపాణి ఆర్థిక సాయం అందించారు.

## కడియంను కలిసిన కోడూరు గ్రామ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 27:** మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని తన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా గ్రామస్తులు మాట్లాడుతూ కోడూరు పెద్ద వాగులో వర్షకాలం లో వాగు దాటడం ఇబ్బందికరంగా ఉందని, వెంటనే పైపులైన్ వేయాలని, ఆదే విధంగా గ్రామాభివృద్ధికి సహరించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కలిసిన ఖమ్మం నగర అధ్యక్షులు కుమలి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 27 / అక్షరం న్యూస్:/ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని బుధవారం ఖమ్మం నగర అధ్యక్షులు కుమలి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందని ఖమ్మంలో వినోద్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించాలి

**- శ్రీబాలాజీ లైట్ హౌజ్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు : తూము చౌదరి**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మార్చి 27/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణంలోని ఎంజి రోడ్డులో ఆంగొత్ రవి, ఆంగోత్ నవీన్ లచే ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ లైట్ హౌజ్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యజమానులు ఆంగొత్ రవి, ఆంగోత్ నవీన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దినదినాభివృద్ది చెంది, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ, అభివృధి ఫలాలను అర్హులందరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూనెం శ్రీనివాస్, ఎండి గౌస్ పాషా, సూరిబాబు, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 27:** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనగామ జిల్లా సరిహద్దయిన పెంబర్తి ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భముగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకముగా వ్యవహరించాలని. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని. అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో జనగామ ఇన్స్పెక్టర్ రఘు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌ల ద్వారా విద్యార్థులకు సరైన గైడేన్స్ అందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- 100 గ్రామాల్లో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ**
**- ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించాలి**
**- సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -27 అక్షరం న్యూస్:** సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు సరైన గైడేన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాబోయే వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో లిభారత్ దేఖోలి టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. సమ్మర్ క్యాంప్ ను వినియోగించుకుని వాలంటీర్లు విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇవ్వాలని అన్నారు. సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను సైతం బోధించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో పాల్గొని విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధించాలని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం వాలంటీర్లు చేస్తున్న బాధ్యత చాలా గొప్పదని, సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు మంచి అంశాలను నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్ క్యాంపులో రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 63 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎం.ఈ.ఓలు, టీచర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**- గర్భిణీ స్త్రీలకు వంద శాతం ఏ.ఎన్.సి చెకప్ మూడు స్టేజీ లలో నిర్వహించాలి**
**- మాతృ మరణాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత వైద్య అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 27 అక్షరం న్యూస్:** మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 2023 సంవత్సరంలో మరణించిన మాతృమూర్తుల పై వైద్యాధికారులతో సమీక్షించారు.

2023 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలో 6 మంది మాతృమూర్తులు మరణించడం జరిగిందని, దీనికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రి, రామగుండంలో వైద్య కళాశాల, వైద్య రంగంలో ప్రభుత్వ పరంగా నూతన వైద్యుల నియామకం, సౌకర్యాలు కల్పన చేసినప్పటికీ 6 గురు మహిళలు చని పోవడానికి గల కారణాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగిన పొరపాట్లు, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెన్సిటివ్ కేసులను గుర్తించి అవసరమైన వైద్యచికిత్స అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని, క్రిటికల్ కేసులను గుర్తించి ప్రత్యేక వైద్య చికిత్స అందించాలని, గర్భిణీ స్త్రీలను క్షేత్ర స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఫాలో అప్ చేయాలని, రెగ్యులర్ గా మందులు వాడకం, పౌష్టికాహారం తీసుకోవడం వంటివి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గర్భిణీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని, మొదటి, రెండవ త్రైమాసంలో వైద్య అధికారితో, మూడు, నాల్గవ త్రైమాసంలో పరీక్ష చెయ్యాలని అన్నారు. గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నట్టు అనుమానం వున్నచో సంబంధితనిపుణలచే పరీక్ష చెయ్యాలని అన్నారు. ఆశ లు, ఎ.ఎన్.ఎం. లు అన్ని గర్భిణీ స్త్రీలచే సమన్వయం చేసుకొని వారికి తోడుగా ప్రసూతి కేంద్రంకు వెళ్ళాలని, మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జెడ్. పి. సీ. ఇ. ఓ. కే.నరేందర్, డి.సి.హెచ్.ఎఎస్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృపా బాయి, డాక్టర్ వాణిశ్రీ, గైనకాలాజిస్ట్ లు డాక్టర్ అరుణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్రవంతి, ప్రైవేటు గైనిక్ వైద్యులు డాక్టర్ విజయ,వివిధ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషి రూపంలోనే భగవంతుడు ఉంటాడు

**- శ్రీ శ్రీ శ్రీ త్రిదండ చిన్న జీయర్ స్వామి**



**జ్యోతి నగర్ మార్చి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మన ముఖాన్ని మన కళ్ళతోనే చూసుకోవడం సాధ్యం కాదని జీవం లేని అద్దం సహాయంతో ముఖం చూసుకోని ఏ విధంగా అందంగా ఉంచుకుంటామో అదేవిధంగా విగ్రహ రూపంలో ఉన్న భగవంతుని పూజిస్తామని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు, బుధవారం ఉదయం ఎన్ టి పి సి రామగుండం మేడిపల్లి రోడ్డులో గల చిలకలయ్య గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి నూతన ఆలయ ప్రతిష్టాప మహెూత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్టాపన చేశారు, ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భగవంతుడు అందరిలో ఉన్నాడని ఆయన ఒక అంతర్యామి అని అన్నారు,ప్రతి మనిషిలో కోరికలు కోపాలు తాపాలు కనిపిస్తాయని, ఇదే తరహాలో మనిషిలో కూడ భగవంతుడు ఉంటాడని అన్నారు , మన ముఖం చూసుకోవడానికి ఉపయోగపడే అద్దం అనే వ్యవస్థను ఏ విధంగా ఏర్పాటు చేసుకుంటాము దేవాలయంలో విగ్రహ రూపం ఏర్పాటుకు కూడా దేవాలయ ప్రాంగణంలో గర్భాలయము గజస్తంభము లాంటి అనేక వాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు విగ్రహ రూపంలోనే భగవంతుడు ఉంటాడని ఆయన భక్తులకు వివరించారు, ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్టాపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చెట్యాల రామారావు, కేశవరావు సత్యనారాయణ రావు సతీష్ రావు కృష్ణమోనేని వెంకట రామారావు శరత్ రావు శ్రీపతిరావు లతో పాటు ఈశ్వర్. అమరేందర్ రావు లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# నృత్య నీరాజన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ..






**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియూ శ్రీ లంబోధర కల్చరల్ అకాడమీ.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 27 (అక్షరం న్యూస్):** తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని రాజన్న ఆలయ కళాభవన్ నందు తేదీ ఈనెల 31 ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లిఉగాది సంబరాలు 2024లి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియూ, కార్యక్రమం తదుపరి నాట్య గురువులకు ఉగాది ఆదియోగి పురస్కారాల తోపాటు పాల్గొన్న చిన్నారులకు బాల మయూరి ఉగాది, నటరాజ ఉగాది మరియూ నంది అవార్డులతో సత్కరించనున్నట్లు లంబోధర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ కళా అశోక్ మరియు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

# రాములవారి 26 రోజుల హుండీ ఆదాయం 74 లక్షలు..

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 27/అక్షరం న్యూస్ :** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నేడు హుండీలను తెరిచి లెక్కింపు జరిపారు 26 రోజులుగా గాను హుండీ ఆదాయం 71,22,878 అన్నదానం ఆదాయం 1,61,100 గోశాలకు లక్షా 95 వేల 363 మొత్తం ఆదాయము 74 లక్షల 79 వేల 341 ఆదాయం లభించినట్లు మరియు యూఎస్ డాలర్సు 270.. కెనడా డాలర్స్ 50. మలేషియా 20 వియత్నం 2000 లభించినట్లు ఈ ఓ ఎల్ రమాదేవి తెలియజేశారు ఈ మొత్తము బ్యాంకు అధికారులకు జమ చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భవాని రామకృష్ణ ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- రైతుల ప్రాణాలను బలికొంటున్న సర్కార్**
**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజం**



**పెద్దపల్లి రూరల్ మార్చి 27 అక్షరం న్యూస్:** పెద్దపల్లి భారాసా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించక కర్షకుల ప్రాణాలు బలికుంటుందని ఆరోపించారు.బుధవారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ...రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను ఆగం చేస్తున్నదన్నారు.ఎండిపోయిన పంటలకు రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికలు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. రైతులు అన్నమో రామచంద్ర అంటున్న ప్రభుత్వానికి కనికరం లేదన్నారు.రైతులు సచ్చిపోతున్నా...ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతుల బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అరచేతిలో వైకుంఠం చూపిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మూడు పిల్లర్లు కుంగితే దానిని సాకుగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. రైతుభరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.15,000ల సాయం, 2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతులను కన్నీరు పెట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, బాలసాని ఈశ్వర్,మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య,ఆవుల కిషన్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు మేకల కుమార్,సలెంద్ర రాములు,కిట్టు, ధర్మపురి,ఉప్పు రాజ్ కుమార్, పుదరి చంద్రశేఖర్, వార్త శ్రీధర్,బాలసాని నరేష్,జక్కుల శ్రీకాంత్, ఎల్లారెడ్డి,శంకర్, ఆనంద్, తిరుపతి, వెంకటేశం, ప్రవీణ్, నర్ల అంజయ్య, కారెంగుల అజయ్, బత్తుల లింగయ్య ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్...





**- 11 ఏళ్ల చిన్నారి కడుపులోంచి వెంట్రుకలు వెలికితీత...**

**ఖమ్మం /తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్):** నగరంలోని పల్స్ ఆసుపత్రిలో పదకొండేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. బాలిక కడుపులో నెలల తరబడి పేరుకుపోయి సుమారు 25 సెంటీ మీటర్ల పొడవు, 10 సెంటీ మీటర్ల వెడల్పు తో జీర్ణాశయానికి అడ్డుగా ఉన్న వెంట్రుకలను తొలగించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అన్వర్ తెలపిన మేరకు.. 11 ఏళ్ల అమ్మాయి శరణీ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకుంటున్నా. నొప్పి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆ పాప తల్లిదండ్రులు తమ ఆసుపత్రికి రాగా.. తాను క్షుణ్ణంగా పరీక్షించి.. పాప వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు పాప వెంట్రుకలు నోట్లో పెట్టుకుని నమలటం చూశామని చెప్పడంతో.. పరీక్షలు నిర్వహించగా.. జీర్ణకోశంలో అడ్డుందని గుర్తించాము.. వెంటనే తమ సహచర వైద్యుడు డాక్టర్ ఆనంద్ గౌడ్ పాప తల్లిదండ్రులకు పరిస్థితి వివరించి ఆపరేషన్ చేశారు. పాప కడుపులో దాదాపు 25%ఎవ% పొడవు 10%ఎవ% వెడల్పు చొప్పున వెంట్రుకలు చుట్టుకుని ఆహారాన్ని లోనికి పోనీయకుండా.. అడ్డుగా ఉన్న వెంట్రుకలు తొలగించారు. ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉందని.. క్రమేపి కోలుకుంటున్నట్లు వెల్లడించారు. వెంట్రుకలు తినటం అనేది ఒక జబ్బు.. దీనిని ట్రైకోఫేజియా అంటారని డాక్టర్ అన్వర్ తెలిపారు. మానసిక సమస్యల కారణంగా ఈ జబ్బు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలల తరబడి కడుపులో వెంట్రుకలు పేరుకుపోవడాన్ని ట్రైకోబెజర్ అంటారని వివరించారు.

# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు అయిలేని మోహన్ రెడ్డి



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 27(అక్షరం న్యూస్ ):** ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు అయిలేని మోహన్ రెడ్డి అని అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో (కీ"శే) అయిలేని మోహన్ రెడ్డి కుమారుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యములో 27వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకులు కీ.శే అయిలేని మోహన్ రెడ్డి హుస్నాబాద్ ప్రాంతం లో సుధీర్ఘంగా రాజకీయాలలో పని చేసి ప్రజల హృదయాలల్లో నిలిచిన నాయకుడు అని అన్నారు.1996 సంవత్సర కాలములో నక్సలైట్ల చేతిలో హత్య గురైనారు.హుస్నాబాద్ ప్రాంత అప్పటి పీపుల్స్ వార్ దళం కేవలం కొంత మంది చెప్పుడు మాటలు విని మా నాన్నను అన్యాయంగా హత్య చేసినారు పీపుల్స్ వార్ పార్టీ ఒక చెప్పుడు మాటలు విని అలోచన చేయకుండా మా నాన్న ను హత్య చేయడం వలన మా కుటుంబం రోడ్డున పడ్డాధి అదేవిదంగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ఒక మంచి నాయకున్నీ కోల్పోయినారు.మా నాన్న ప్రజల కోసం చేసిన సేవలు ఇప్పటికి ప్రజలు మర్చిపోలేదు అన్నారు. వారి ఆశయాలను తప్పకుండా ముందుకు తిసుకవెల్లుతాను తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేడం లింగామూర్తి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసిన వారిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరు అన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా, నాయకులు బోలిశెట్టి సుధాకర్, అయిలేని శంకర్ రెడ్డి,ఇంద్రాల సారయ్య పాకాల శ్యామ్ సుందర్, కాయిత లక్ష్మారెడ్డి,లక్ష్మణ్, సునిత, పద్మ,సరిత, కార్మిక సంఘ నాయకులు మల్లయ్య, సాయిలు, రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు,బురుగు కిష్టయ్య,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందించిన సేవల ఫలితమే ఎమ్మెల్యే పదవి

**- నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే నాయకునికే ప్రజాదరణ**
**- ప్రజల నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేస్తా ఎమ్మెల్యే : కూనంనేని**



**భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి /మార్చి 27/ అక్షరం న్యూస్:** ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితాన్ని గుర్తించిన ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ హమాలీ కాలనిలో గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునికి ప్రజాదరణ లభిస్తుందని ఇటీవల జగిరిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయని అన్నారు. అహంకారంతో విర్రవీగే నాయకుడిని, ప్రజా ప్రతినిధిని జనం ఆదరించరని అన్నారు. పేద ప్రజలు, కార్మికులు, కర్షకులకోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజలపక్షమే వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిస్కారంకోసం అనునిత్యం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికారపార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోనని పునరుద్ఘాటించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో మునుపెన్నడూలేని విధంగా వందరోజుల్లోనే రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎలుక రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సారయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, నాయకులు బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్ తో దగ్ధం అయిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) మార్చి 27 :** రఘునాథపల్లి మండలంలో ని ఖిలా షాపూర్ గ్రామంలో ఇటీవల బండి శివ ఇల్లు ప్రమాదవషాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దగ్ధం అయిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-2 అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దుండే రాజేందర్



**రామగిరి( పెద్దపల్లి జిల్లా), మార్చి 27 (అక్షరం న్యూస్) :** ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2 ఐఎన్టియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దుండే రాజేందర్ నియమికమయ్యారు. తనను అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దుండే రాజేందర్ తన నియమాకానికి సహకరించిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు %ఎ%కి, ఐఎన్టియుసిసెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి, ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి కి, నూతనంగా ఎన్నికైన పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ కి, బ్రాంచి సెక్రటరీ సందెల కుమార్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకిచ్చిన ఈ పదవికి న్యాయం చేకూరుస్తానని, కార్మికుల పక్షాన ఎల్లప్పుడు పాటు పడతానని తెలిపారు..

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి




**మద్నూర్ /మార్చ్ 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ ముజీబ్ ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున కామారెడ్డి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాలు మేరకు 2024 పార్లమెంట్ ఎన్నికల కొరకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్ కార్యాలయం నుండి మద్నూర్ బస్టాండ్ వరకు 5 కె రన్ భాగంగా రోడ్డు మీద మానవహారం తో ఓటు హక్కు వినయోగించుకోవాలని నినాదనలు తెలియజేస్తూ ఓటు హక్కు యొక్క విశిష్టత ను తెలియజేశారు. గ్రామాలలో కూడా ఓటు హక్కు కలిగిన యువత నుండి వృద్ధులు వరకు ఓటు హక్కు సద్వినియోగం చేస్కునేవిధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. బస్టాండ్ నుండి గాంధీ చౌక్ వరకు ఓటరు సద్వినియోగం అవగాహన ర్యాలీ నిర్వహించి మండల ప్రజలకు ఓటరు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ వెంకట్ నర్సయ్య, ఎలక్షన్ సెక్షన్ అధికారి విజయ్, ఆర్. ఐ. శంకర్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, రవి, మండల కార్యదర్శులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కొనిజర్ల మండల నాయకులు..



**ఖమ్మం/వైరా మార్చి 27 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధావత్ సైదులు నాయక్, కౌసల్య దంపతుల కుమారుడు సురేష్ కు స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన పల్లవితో నిశ్చితార్థ వేడుక బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల సీనియర్ నాయకులు రాంపుడి రోశయ్య, రాయల పుల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గిరిజన సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌దే ఘన విజయం

**- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ ..**



**ఖమ్మం/ వైరా మార్చి 27 (అక్షరంన్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం బీఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారని, తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్లో ముంగేసిందని, ఏడు నుండి ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో గ్రామ పంచాయితీకి రావలసిన నిధులను గత పాలకులు రాకుండా ఆలస్యం చేశారని, తద్వారా కొంతమంది సర్పంచులు వారి ఆస్తులను అమ్ముకోవడం, మహిళా సర్పంచులు అయితే వారి పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని, గ్రామ పంచాయతీలకు రావలసిన అన్ని నిధులను విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఉత్సాహాన్ని నింపడానికి సమావేశాలు నిర్వహిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను వివరిస్తూ ప్రజల్లో దూసుకుపోతమన్నారు. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం, తుంబూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి సమీప బంధువు పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నర్సిరెడ్డి- రమాదేవి దంపతుల కూతురు వర్ష- సుచన్ రెడ్డి ల వివాహం ఉషా హరి కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో వైభవంగా జరిగింది ఈ వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుం బూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, కామేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాం రెడ్డి జగన్నాథరెడ్డి, దమ్మాలపాటి సత్యం చల్ల మల్లయ్య, దేవ%శీ%ద్ల రామకృష్ణ,బావ్ సింగ్ జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 27(అక్షరం న్యూస్ ):** రాబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల నిర్వహణ పైన హుస్నాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ప్రతి బుధవారం రోజున నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల నిర్వహణ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుండి కేడం లింగమూర్తి , బి ఆర్ ఎస్ నుండి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సిపిఐ నుండి గడిపే మల్లేశం,బీజేపీ నుండి దొడ్డి శ్రీనివాస్, మరియు హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రుక్మిణి హాజరైనారు.

## రాజ్యాంగ పరిరక్షణ మన ధ్యేయం..

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 27 (అక్షరం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా సిక సురేష్, ఉపాధ్యక్షుడిగా సిక కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా సిక క్రాంతి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ముల రవీందర్, తాడూరి చిరంజీవి, వేల్పుల రాజేష్, పులి కరుణాకర్, రేణిగుంట్ల శ్రీనాథ్, రుద్రారపు రజినీకాంత్, సిక అశోక్, సిక బాబు, పులి వెంకటరాజం, స్వామి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ పూడిక మట్టి సాగు భూముల్లో తొలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలి


- ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలి...
- గత ప్రభుత్వం మీషన్ కాకతీయ లాగా
- జెసిబి ఖర్చు ప్రభుత్వం భరించాలి ..
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి..



**ఖమ్మం/ వైరా మార్చి 27 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ తోపాటు ఇతర చెరువులు నుంచి పూడిక మట్టి సాగు భూముల్లో తొలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలి అని, ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైరా ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మీషన్ కాకతీయ పేరు తో చెరువులు కుంటలు పూడిక తీసి జేసిబి ఖర్చు ప్రభుత్వం భరించి రైతులు సాగు భూములకు సాంద్రమైన మట్టి తరలింపు జరిగింది అని అన్నారు, నూతన ప్రభుత్వం కూడా జేసిబి ఖర్చు భరించి తక్కువ ఖర్చు తో రైతులు పంట పొలాల్లో చెరువులు కుంటలు నుంచి మట్టి తరలింపు కు సహాయం అందించాలని కోరారు, ఎకరానికి నలభై, ఏభై ట్రాక్టర్ ట్రిప్పులు కాకుండా వంద ట్రాక్టర్ ట్రిప్పులు కు అవకాశం కల్పించాలని, జిల్లా లో అన్ని చెరువుల్లో నీరు అందుబాటులో లేకుండా పోయింది అని సాంద్రమైన మట్టి తరలింపు కు అవకాశం ఉంది అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కురగుంట్ల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు,చిత్తారు మురళి, వడ్లమూడి మధు, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లకు కల్పించవలసిన మౌలిక వసతులకై వీడియో కాన్ఫరెన్స్





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 27/ అక్షరం న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లకు ఎలక్షన్ సామాగ్రి పంపిణీ చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుకూలమైన రూట్ మ్యాప్ ను సంబంధిత డీఎస్పీలు మరియు సెక్టోరియల్ అధికారులు కోఆర్డినేషన్ తో తయారుచేసి ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని పినపాక నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్ సంబంధిత సెక్టోరియల్ అధికారులు, తాసిల్దారులకు, సిఐ ఎస్ఐ లకు సూచించారు.బుధవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి పినపాక నియోజకవర్గం లోని సెక్టరియల్ అధికారులు, తాసిల్దారులు, సిఐ, ఎస్ఐ లకు పినపాక నియోజకవర్గం లోని పోలింగ్ స్టేషన్ లకు కల్పించవలసిన మౌలిక వసతుల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధిత సెక్టోరియల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి మరియు సిబ్బందిని చేరవేయడానికి నిర్దిష్టమైన రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు రోజులలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, సెక్టోరియల్ అధికారులు మాత్రం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా డి.ఎస్.పి పోలీసుల సహకారం తీసుకొని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రూట్ మ్యాప్ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోనివాలని ఆయన అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 6, 7, 8, ఓటర్లకు సంబంధించిన పారములు తొందరలో పూర్తి చేయాలని అలాగే పారము 12 డి సంబంధించిన ఓటర్ల వివరాలు అనగా వికలాంగులు, 85 సంవత్సరాల నిండిన వారికి సంబంధించిన ఫారములు త్వరగా పంపిణీ చేయాలని, ఏ తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో వారికి సంబంధించిన హారములు ఉంచొద్దని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో టాయిలెట్స్, రాంపులు, వాష్ రూమ్, కరెంటు, సరిపడా ఫర్నిచర్ తప్పనిసరిగా ఉండాలని, అందుకు సంబంధిత సెక్టేరియల్ అధికారులు వారి రూట్ లోని పోలీస్ స్టేషన్ లు ఏవైనా అనుకూలంగా లేకపోతే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలు, గురుకులం పాఠశాలలు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. విసికి గైర్హాజరైన సెక్టోరియల్ అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎలక్షన్ డిటీ నాగరాజుకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఇల్లందు డిఎస్పీలు మరియు పినపాక నియోజకవర్గం తాసిల్దారులు, సిఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను సవరించాలి

- కనీస వేతనం రూ.28 వేల రూపాయలు అందేలా ప్రభుత్వం చూడాలని సిఐటియు డిమాండ్
- కార్మిక ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.27/ అక్షరం న్యూస్:** ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లు, షెడ్యూలు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని , అందరికీ 28 వేల రూపాయలు అందేలా ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు .ఈసందర్భంగా కార్మికులు పనిచేసే పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. కనీస వేతనాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన కనీస వేతనాల చిత్తుప్రతిని (డ్రాఫ్ట్ లెటర్) ని సవరించాలని సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము విడుదల చేసిన కనీస వేతనాల ప్రభుత్వ ఉత్తర్వులు వెనక్కు తీసుకొని కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. ఇప్పటికే ప్రభుత్వం కనీస వేతనాలు 12 వేల రూపాయలు ఉండాలని ఒక డ్రాఫ్ట్ ను సవరణల కోసం పంపిందని సిఐటియు కార్మిక వర్గం ఆ డ్రాఫ్ట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కనీస వేతనం 18000 ఉండాలని సుప్రీంకోర్టు , అనేకమంది మేధావులు చెప్పినప్పటికీ అవన్నీ బేఖాతరు చేసి కనీస వేతనాలు మరింత తగ్గించి ఇవ్వాలనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్, హై స్కిల్డ్ వేతనాలను సవరిస్తూ 18000 ,28000 ,32వేల రూపాయలు ఉండే విధంగా ప్రభుత్వం నూతన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలను సవరించి కార్మిక వర్గానికి న్యాయం చేసే వరకు సిఐటియు ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉండాలని కనీస వేతనాల సవరించి ప్రతి కార్మికుడికి నూతన కనీస వేతన ఉత్తర్వులు అమలు చేసే విధంగా చూడాలని జరుగుతున్న పోరాటంలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కార్మికులు వేణు, రబ్బు, బాషా,శ్రావణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ పీఎస్ పరిధిలో రూ.9.5లక్షలు పట్టివేత

- ఎలక్షన్ కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు సుజాతనగర్ ఎస్.హెచ్.ఓ : జుబేదా బేగం



**భద్రాద్రి జిల్లా /సుజాతానగర్/ మార్చ్.27/ అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో మరియు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలమేరకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా సుజాతనగర్ మండలం లో ఎస్.హెచ్.ఓ షేక్ జుబేదా మరియు తన టీం తో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో జూలూరుపాడుకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి రూ 9.5 లక్షల రూపాయలు ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండగా సీజ్ చేయడం జరిగిందని ఎస్ కె.జుబేదా తెలిపారు .అనంతరం ఎస్ కె.జుబేదా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా కోడు విధించి కొన్ని నిబంధనలు ఈసీ ప్రకటించిందని, ఈ క్రమంలో అక్రమ మద్యం మరియు అక్రమ డబ్బుని అరికట్టే ప్రయత్నంలో నాతోపాటు నా టీం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ,అందులో భాగంగా రూ.9.5 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయి సుడిగాలి పర్యటన...





**ఖమ్మం/ తల్లాడ మార్చి 27 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో కార్యక్రమాల్లో పాల్గొని పాల్గొన్నారు. కుర్నవల్లి, లక్ష్మీపురం, మిట్టపల్లి, నూతనకల్లు, గొల్లగూడెం తదితర గ్రామాల్లో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కుర్నవల్లిలో అభయాంజనేయ స్వామి బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

